




# విజయభాను








విశాఖపట్నం, మంగళవారం 03-03-2020 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 151 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### బాబు కుట్రతోనే

# బీసీలకు అన్యాయం జరిగింది



- రిజర్వేషన్లు 50శాతానికి లోబడే ఎన్నిక నిర్వహణ
- చంద్రబాబు కుట్రలో భాగంగానే హైకోర్టులో పిటిషన్
- బీసీలకు చంద్రబాబు ఇచ్చే బహుమానం ఇదేనా?
- హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- బీసీలకు న్యాయం చేయలేకపోయామనే బాధ
- మున్సిపల్‌శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

తాడేపల్లి : స్థానికల సంస్థల ఎన్నికల రిజర్వేష్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అను గుణంగా 50 శాతం రిజర్వేషన్లకు లోబడే ఎన్నికకు వెళ్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగుల బలహీన వర్గాలు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం భావించిందని, కానీ టీడీపీ కుట్ర కారణంగానే ఈ అంశాని కోర్టు తోసిపుచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. అధిక శాతం ఉన్న బలహీన వర్గాలకు న్యాయం చేయ లేకపోయాము అనే బాధ సీఎం తరువాయి 2లో..

### నిర్భయ దోషుల ఉరి..

# మరోసారి వాయిదా

### డెత్ వారెంట్లపై స్టే



న్యూఢిల్లీ : నిర్భయ దోషులకు మరోసారి ఉరి వాయిదా పడింది. నిర్భయ దోషుల ఉరిశిక్ష అమలుపై ఢిల్లీ పటియాలా హౌస్ కోర్టు మరోసారి స్టే విధించింది. గతంలో ఇచ్చిన డెత్ వారెంట్లపై స్టే ఇవ్వాలంటూ నిందితుల్లో ఒకడైన పవన్ కుమార్ గుప్తా సోమవారం ఉదయం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్షమాభిక్ష పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున స్టే ఇవ్వాలని పిటిషన్‌లో గుప్తా కోరాడు.

దీంతో విచారణ అనంతరం ఉరిశిక్ష అమలుపై స్టే విధించింది. స్టే ఇవ్వడం ఇది మూడోసారి. జనవరి 22, ఫిబ్రవరి 1న ఉరి తీయాలంటూ ఇచ్చిన డెత్ వారెంట్లపై కోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. మార్చి 3న ఉదయం 6 గంటలకు నలుగురు దోషులను ఉరి తీయాలని గతంలో కోర్టు డెత్ వారెంట్లు ఇచ్చింది. కానీ గుప్తా పిటిషన్‌తో అది కూడా ఆగిపోయింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు డెత్ వారెంట్లపై స్టే విధించింది పటియాలా హౌస్ కోర్టు.

## ఉరి వాయిదాతో నిర్భయ తల్లి కంటతడి



న్యూఢిల్లీ: నిర్భయ దోషుల ఉరిశిక్షపై ఢిల్లీ కోర్టు మరోసారి స్టే విధించడంపై బాధితురాలి తల్లి తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఉరిశిక్ష పదే పదే వాయిదా పడడం మన వ్యవస్థ వైఫల్యమంటూ ఆమె కంటతడి పెట్టారు. తీర్పు వెలువడిన అనంతరం కోర్టు తరువాయి 2లో..




## ఢిల్లీ అల్లర్లపై విపక్షాల నిరసన

- రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు హాజరు
- హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

న్యూఢిల్లీ : పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సమావేశం ప్రారంభమైన వెంటనే జేడీయూ ఎంపీ బైద్యనాథ్ ప్రసాద్ మృతికి సభ సంతాపం తెలిపింది. అనంతరం సభను మధ్యాహ్నం 2గంలకు వాయిదా వేశారు. మరోవైపు పార్లమెంట్ ఆవరణలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఢిల్లీ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం విఫలమైందంటూ నిరసన తెలిపాయి. ఢీల్లీ అల్లర్లకు బాధ్యత వహిస్తూ హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని విపక్షాలు తరువాయి 2లో..

# ఆస్తి సృష్టించే కార్యక్రమమే ఇళ్ళ స్థలాల పంపిణీ




### రైతులకు భద్రత, భరోసా ఇవ్వాలి

### జూన్ 30 నాటికి భూ రికార్డుల నవీకరణ

### ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్

శ్రీకాకుళం: రాష్ట్రంలో భూ రికార్డుల నవీకరణ కార్యక్రమం జూన్ 30 నాటికి పూర్తి చేయాలని రెవిన్యూ అధికారులను సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆదేశించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్య మంత్రి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నవరత్నాలలో భాగంగా పేదలందరికి ఇళ్ళ స్థలాల పంపిణీ, రెవిన్యూ రికార్డుల నవీకరణ కార్యక్రమంపై రెవిన్యూ, గృహ నిర్మాణ సంస్థ తదితర శాఖల అధికారులతో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి సిహెచ్. శ్రీరంగనాథ రాజు, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ లతో కలసి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆస్తి సృష్టించే కార్యక్రమం ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమం అన్నారు. జిల్లాలో పనులు మంచి పురోగతిలో ఉన్నాయని ప్రశంసించారు. ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీచేశారని పేర్కొన్నారు. పేదల భూములు తీసుకుంటే నష్టపరిహారం అందించాలని సూచించారని చెప్పారు. తప్పని సరి పరిస్థితి అయితే తప్ప డి పట్టా, అసైన్డ్ భూములు తీసుకోవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఏ ఒక్కరి కళ్ళల్లో కన్నీరు కనిపించారాదని సీఎం ఆదేశాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి నివాస స్థలాలు ఇవ్వాలని సూచించారని చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల మందికి ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపడుతున్న సంగతి విదితమేనన్నారు. 1970 దశకంలో స్థలాల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, ఇంత వరకు 20 లక్షలకు మించి ఏ రాష్ట్రంలోను పంపిణీ కాలేదని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మందికి ఇళ్ళ పట్టాల పంపిణీ అనే మహా కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భూ రికార్డుల నవీకరణ కార్యక్రమం సాహసోపేతమైనదన్నారు. మునసబు, కర్ణం వ్యవస్థ తరువాత రికార్డుల నవీకరణ పక్కగా జరుగలేదని అన్నారు. ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి భూ రికార్డుల నవీకరణ చేపట్టాలని చట్టం సూచించినప్పటికి అటువంటి కార్యక్రమం జరగలేదని అన్నారు. భూ రికార్డుల నవీకరణ చేయకపోతే రైతులు, రెవెన్యూ శాఖ నష్టపోతాయని అన్నారు. గ్రామ సచివాలయాల్లో 11,150 మంది సర్వేయర్ల నియామకం చేపట్టామని, వారి సేవలను వినియోగించుకుంటూ సర్వే పనులు చేపట్టాలని తరువాయి 2లో..

## మిషన్ బిల్డ్ ఏపీపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: మిషన్ బిల్డ్ ఏపీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ బిల్డింగ్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్‌బీసీసీ) లిమిటెడ్ సీఎండీ పి.కె.గుప్తా, ఇతర ప్రతినిధులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూములు గరిష్ట వినియోగం, అందులో చేపట్టాల్సిన పలు ప్రతి తరువాయి 2లో..

## రాజకీయ లబ్ధికోసమే ప్రజలను రెచ్చగొడుతున్నారు

- సీఏఏ వల్ల ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



విజయవాడ: మత విద్వేషాలను రెచ్చగొట్టే పనిలో ప్రతిపక్షాలు ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఏపీ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను రాజ్‌భవన్‌లో సోమవారం ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ.. నెల్లూరులో రథం తగలబెట్టి, తరువాయి 2లో..

## ప్రజలందరికి దేవుడి ఆశీస్సులు అందాలి

### ద్వారకాతిరుమలకు నూతన పాలక మండలి ఏర్పాటు

పశ్చిమ గోదావరి : హిందూ సంప్రదాయాలను కాపాడుతూ ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరికి దేవుడి ఆశీస్సులు అందించాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారకా తిరుమల నూతన పాలకమండలిని ఏర్పాటు చేశారని ఉప ముఖ్యమంత్రి ఆళ్లనాని తెలిపారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థాన నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం జరిగింది. 16 మంది సభ్యులతో దేవస్థాన పాలక మండలి ఏర్పాటైంది. పాలకమండలి సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ఆళ్లనాని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమంలో ఎంపీ మార్గాన్ని భరత్, ఎమ్మెల్యేలు పుప్పాలా వాసు, బాబు తలారి వెంకట్రావు, పాలక మండలి ఆలయ ఛైర్మన్ యస్.వి. సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్లనాని మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్.. ట్రస్ట్ బోర్డులో బడుగు, బలహీన వర్గాల వారితో పాటు మధ్యతరగతి వారికి చోటు కల్పించారని తెలిపారు.



ట్రస్ట్ బోర్డులో మెంబర్‌గా ఉన్నవారు కొంత సమయం కేటాయించి దేవుడికి సేవ చేయడంతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ద్వారకా తిరుమల దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు.




# సీఎం జగన్ మానసిక పుత్రిక దిశ చట్టం

- దిశ చట్టం ద్వారా నైతిక విలువల సమాజావిష్కృతం
- మహిళలు నిశ్శబ్దాన్ని ఛేదించాలని, మనోధైర్యంతో నిలవాలి
- రానున్న రోజుల్లో క్రైమ్ రేట్ శూన్యం కావాలి
- దిశ మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సభాపతి



శ్రీకాకుళం: శ్రీకాకుళంలో దిశ మహిళా పోలీస్ స్టేషన్ రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దిశా చట్టంలో భాగంగా ఈ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ సమక్షంలో దిశ స్టేషన్‌ను సభాపతి ప్రారంభించారు. దిశ మహిళా పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మౌళిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో సభాపతి మాట్లాడుతూ ఆదర్శ సమాజం నెలకొనాలన్నారు. దిశ వంటి చట్టాన్ని తీసుకువచ్చిన దమ్మున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. విలువలుగల సమాజాన్ని ఆవిష్కరించుటకు ముఖ్య మంత్రి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్ మానసిక పుత్రిక దిశ చట్టం అని పేర్కొంటూ బాపూజి కలలు నిజం చేయనున్నారని తెలిపారు. నాగరికత సమాజంలో అనాగరికంగా ప్రవర్తించడం జరుగుతుందని సభాపతి అన్నారు. దిశ చట్టం ద్వారా నైతిక విలువలుగల సమాజం ఆవిష్కృతం కానుందని చెప్పారు. మహిళలపై దాడులు చేస్తే 21 రోజుల్లోనే ఉరికంబం ఎక్కాల్సి వస్తుందనే చైతన్యం దిశా చట్టం తీసుకువచ్చిందని అన్నారు. సమాజానికి ఒక దిశ, దశ సూచించనుందని చెప్పారు. దిశ చట్టంపై శాసన సభలో లోతైన చర్చ జరిగిందని, చర్చల సమయంలో అత్యంత నిశ్శబ్ద వాతావరణం అలుముకుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దిశ చట్టంపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. దిశ చట్టం ద్వారా ప్రతి జిల్లాలో ప్రత్యేక న్యాయ స్థానం ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా 21 రోజుల్లోనే కేసు పరిష్కారం చేస్తారని తెలిపారు. దిశ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. మహిళలు నిశ్శబ్దాన్ని ఛేదించాలని, మనోధైర్యంతో నిలవాలని పిలుపునిచ్చారు. పరువు పేరుతో నిశ్శబ్ధంగా ఉండరాదని, ధైర్యంగా ముందుకు రావాలని కోరారు. ప్రజలు సహకరించాలని అన్నారు. కేరళ, ఒడిషా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి దిశా చట్టం గూర్చి ముఖ్యమంత్రులు, శాసన సభాపతులు ఆరా తీస్తున్నారని, వారికి బిల్లు అంశాలను పంపించడం జరిగిందని వివరించారు. దిశ చట్టం అమలులో శ్రీకాకుళం ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. నైతిక విలువలు కలిగిన సమాజమే మనల్ని కాపాడుతుందనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు. సమాజాన్ని నైతికత దిశగా, నిజాయితీ దిశగా నడిపించుటకు ముఖ్య మంత్రి కంకణబద్ధులై ఉంటూ నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో అద్భుతాలను మనుషులే సృష్టించారని, దిశ వంటి అద్భుతమైన చట్టాన్ని కూడా జగన్ అనే వ్యక్తి తీసుకువచ్చారని ప్రశంసించారు. ప్రతి అంశానికి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గుముఖం పట్టిందని, రానున్న రోజుల్లో క్రైమ్ రేట్ శూన్యం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ మాట్లాడుతూ మహిళలకు అత్యంత భద్రత కల్పించిన చట్టం దిశ చట్టం అన్నారు. మహిళ భద్రతపట్ల అత్యంత బాధ్యతతో ముఖ్య మంత్రి ఉన్నారని చెప్పారు. దిశ సంఘటన జరిగినపుడు ముఖ్య మంత్రి ఎంతో మదనపడుతూ తనకు తల్లి, భార్య, చెల్లి, కూతుర్లు ఉన్నారని పేర్కొనడాన్ని గుర్తు చేసారు.

విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి ఎల్.కె.వి.రంగారావు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు రెండు అంశాలు ముఖ్యమన్నారు. ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన అవసరమని తద్వారా చట్టాలను సక్రమంగా ఉపయోగించుకోగలరని చెప్పారు. నేరం చేస్తే కఠిన శిక్షలు అనుభవించాలనే భయం కలగడం వలన కూడా నేరాల నియంత్రణకు ఉపయోగపడతాయని తెలిపారు. దిశ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. దిశ చట్టాన్ని మహిళలు సరైన దిశగా ఉపయోగించుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ దిశ చట్టం చారిత్రాత్మకమన్నారు. చట్టం తీసుకురావడమే కాకుండా అమలు చేయుటకు అవసరమగు సదుపాయాలను ప్రభుత్వం చేపట్టడం గర్వకారణమన్నారు. చట్టంలో భాగంగా దిశ పోలీసు స్టేషన్, వన్ స్టాప్ కేంద్రం ఏర్పాటు, జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీసు స్టేషన్, వన్ స్టాప్ కేంద్రం ఏర్పాటు జరిగిందని, త్వరలో దిశ కోర్టు ఏర్పాటు జరుగుతుందని చెప్పారు. ప్రతి 15 నిమిషాలకు మహిళ పట్ల ఒక అత్యాచారం, ప్రతి 3 నిమిషాలకు ఒక నేరం జరుగుతున్నట్లు జాతీయ క్రైమ్ బ్యూరో రికార్డుల లెక్కలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. 2018 సంవత్సరంలో 34 వేల నేరాలు రికార్డు అయ్యాయని చెప్పారు. మహిళలు కీలక పాత్ర వహించాలని కోరారు.

పోలీసు సూపరింటెండెంట్ ఆర్.ఎన్.అమ్మి రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కేటాయించిన రూ.11 లక్షల నిధులతో మహిళా పోలీసు స్టేషన్ ను దిశా మహిళా పోలీసు స్టేషన్ గా మరిన్ని మౌళికసదుపాయాలు కల్పించి ఆధునాతనంగా తీర్చిదిద్దామన్నారు. స్టేషన్ జనరల్ ఎవిడెన్సు కలెక్షన్ కిట్, క్రైమ్ సీన్ ఇల్యూమినేషన్ కిట్, ఎలక్ట్రో స్టాటిక్ డస్ట్ ప్రింట్ లిఫ్టర్, బాడీ ఫ్లూయిడ్ కలెక్షన్ కిట్, లేటెస్ట్ ఫింగర్ ప్రింటు డెవలప్మెంటు కిట్, స్టీరియో మైక్రో స్కోప్ తదితర పరికరాలను ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. 31 మంది సిబ్బందిని ఇందులో నియమించామని, ఇందులో ఒక డి.ఎస్.పి, ఐదుగురు సబ్ ఇన్ స్పెక్టర్లు, ఇద్దరు ఏఎస్సైలు, ఏడుగురు హెడ్ కానిస్టేబుల్ లు, ఆరుగురు కానిస్టేబుల్ లు, పది మంది మహిళా కానిస్టేబుల్ లు ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్లు జి.గంగరాజు, పి.సోమశేఖర్, దిశ స్టేషన్ డిఎస్పి డి.ఎస్.ఆర్.వి.ఎస్ మూర్తి, డిఎస్పిలు సి.హెచ్.జి.వి ప్రసాద్, రారాజు ప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరక్టర్ జి.జయదేవి, సిఐలు,ఎస్ఐ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ జ్ఞానలింగేశ్వరస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం



సబ్బవరం : మండలంలోని టెక్కలిపాలెం పంచాయతీ పరిధిలోని టీ. జంగాలపాలెం గ్రామంలో శ్రీ జ్ఞాన లింగేశ్వర స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అనకాపల్లి ప్రసాద్, సోంబాబు ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలనుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభి . షేకాలు హోమములు నిర్వ హించారు.

చుట్టుపక్క గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిగింది ఈ కార్యక్రమంలో అనకా పల్లి అచ్యుతరావు, అనకాపల్లి పైడి లింగం, అనకాపల్లి చిన్న సోంబాబు, అనకాపల్లి శ్రీను, దండేటి ముత్యాల రావు, అనకాపల్లి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవం సందర్భంగా
## మహిళా ఉపాధ్యాయుల ఆటల పోటీలు



అనంతగిరి : మండలంలోని కొత్తూరు పంచాయతీ లో గల శివలింగపురం పాఠశాలలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులు ఆటల పోటీలు పెట్టుకోవడం జరిగింది.

ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు పెట్టారు,

## పశుగ్రాస పెంకంపై రైతులు ఆసక్తి

నాతవరం : పశుగ్రాసం పెంపకంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో గుమ్మిడుగొండ, నాతవరం, మర్రిపాలెం, వెన్నలపాలెం, వల్సంపేట, జిల్లేడుపూడి, మన్యపురట్ల, గునుపూడి గ్రామాల్లో అధిక శాతం రైతులు పాడిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం పశువైద్య కేంద్రాల ద్వారా రాయితీపై పశుగ్రాసం విత్తనాలు రైతులకు సరఫరా చేసింది. వీటితో పశుగ్రాస పెంపకం చేపట్టారు.

## మార్చి 5న ఉపాధ్యాయులు ధర్నా

కోటవురట్ల : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం మార్చి 5న విజయవాడలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విశాఖజిల్లా కార్యదర్శి సత్యాడ దాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రమైన కోటవురట్లలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు విడతలుగా పెండింగ్‌లో ఉన్న డిఎ విడుదల చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలన్నారు. పాఠశాలలో తెలుగు మాధ్యమం కొనసాగించాలన్నారు. పై సమస్యలపై చేపట్టే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చురుగ్గా లేఅవుట్ల పనులు

గొలుగొండ : ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే ప్రాంతాల్లో రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఏఎల్‌పురం, జోగుంపేట, గొలుగొండ ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు రోడ్డు పనులు చేపట్టారు. ఇప్పటికే మండలంలో 1585 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పంపిణీకి లేఅవుట్లు సిద్ధం చేస్తున్నామని తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు.

## 5వ తేదీ నుంచి గ్రామ ధార్మిక సభలు

కోటవురట్ల : సమరసత సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గ్రామాల్లో ధార్మిక సభలు నిర్వహించనున్నట్లు పౌండేషన్ జిల్లా కన్వీనర్ సరగడం సత్య నారాయణ తెలిపారు. ఉగాది పండుగ ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం డివిజన్ కన్వీనర్ దేముడు, ప్రతినిధులు నూకినాయుడు, మండల కన్వీనర్ రాజు బాబు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఢిల్లీ అల్లర్లపై విపక్షాల నిరసన

డిమాండ్ చేశాయి. ఈ మేరకు పార్లమెంట్‌లో ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు పాల్గొన్నారు. ఢిల్లీ హింసకు నిరసనగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా నిరసనకు దిగారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం దగ్గర కళ్లకు గంతలు కట్టుకొని, నోటిపై వేల్లు వేసుకొని నిరసన తెలిపారు. మరోవైపు ఢిల్లీ అల్లర్లు రాజ్యసభను కూడా కుదిపేశాయి. సోమవారం సభ ప్రారంభమవగానే విపక్షాలు ఢిల్లీ అల్లర్లపై చర్చకు పట్టుబట్టాయి. దీనిపై స్పందించిన రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు ఢిల్లీలో సాధారణ పరిస్థితులు ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అంశం గంభీరమైందని, ఇప్పుడే దీనిపై చర్చించడం సరికాదన్నారు. సామన్య స్థితి ఏర్పడిన తర్వాత ఈ అంశంపై చర్చిద్దామని చెప్పారు. వెంటనే కాంగ్రెస్ నేత గూలంనబీ ఆజాద్ లేచి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీలో హింస చెలరేగి పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయినా ప్రభుత్వానికి సోయి లేదని విమర్శించారు. కాగా, ఆజాద్ వ్యాఖ్యలను అధికార పక్షం తప్పుబట్టింది. ఇరుపక్షాలు పోడియం వైపుకు దూసుకురావడంతో చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఢిల్లీలో జరిగిన అల్లర్లలో మొత్తం 46 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## ఆస్తి సృష్టించే కార్యక్రమమే ఇళ్ళ స్థలాల పంపిణీ

ఆదేశించారు. రాష్ట్రంలో 3.30 కోట్ల విస్తీర్ణం భూమి ఉంటే వాస్తవానికి, వెబ్ ల్యాండ్‌కు తేడాలు కనిపిస్తున్నాయని తెలిపారు. 58 లక్షల ఎకరాల తేడా ఉందని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై ఒత్తిడులు ఉన్నాయని, కానీ విజయవంతంగా చేస్తున్నారని ప్రశంసిస్తూ జిల్లాలో 66 గ్రామాల్లో ఇంకా సర్వే చేపట్టలేదని, దానిని నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేసారు. నవీకరణ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులకు నమ్మకం కలిగించే బాధ్యత ఉందని, రైతులకు భద్రత, భరోసా ఇవ్వాలని ఆయన స్పష్టం చేసారు. రెవెన్యూ రికార్డుల నవీకరణ జరిగితే రెవెన్యూశాఖకు ఉపయోగకరమని, చాలా వరకు పని భారం తగ్గుతుందని అన్నారు. రెవిన్యూ శాఖలో కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామ సచివాలయం వరకు మంచి పర్యవేక్షణ అవసరం అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా రెవెన్యూ కార్యాలయాల తనిఖీ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నామని ఉప ముఖ్య మంత్రి చెప్పారు. అధికారుల వద్ద ఉండాల్సిన డిజిటల్ కీ ఆపరేటర్ ల వద్ద ఉంటున్నాయని, ఇది మంచి పరిణామం కాదని తెలిపారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రిని, గృహ నిర్మాణ శాఖ మంత్రిని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు పి.రఘువర్మ, శాసన సభ్యులు కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్, విశ్వాసరాయి కళావతి, రెడ్డి శాంతి, డా. సీదిరి అప్పల రాజు, డిసిసిబి చైర్మన్ పాలవలస విక్రాంత్, వ్యవసాయ మిషన్ సభ్యులు గొండు రఘురాం, జాయింట్ కలెక్టర్-2 ఆర్.గున్నయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, ఆర్డీవోలు ఎం.వి.రమణ, టివిఎస్జి కుమార్, ఐ కిషోర్, గృహ నిర్మాణ సంస్థ పిడి టి.వేణుగోపాల్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్.కూర్మారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహశీల్దార్, గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధికోసమే ప్రజలను రెచ్చగొడుతున్నారు

దేవాలయాలను కూల్చివేసిన ఘటనలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అదే విధంగా పౌరసత్వ సవరణ బిల్లు (సీఏఏ)పై పార్లమెంటులో చట్టం చేసినప్పటీ నుంచి కాంగ్రెస్, వామపక్షాలు క్షేత్రస్థాయిలో ప్రజల్ని రెచ్చగొడుతున్నాయన్నారు. భారతదేశంలో ఎన్ఆర్సీ లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నోసార్లు స్పష్టం చేశారని ఆయన తెలిపారు.

రిజర్వేషన్ల అంశంపై మార్పు చేయడం జరగదని ప్రధాని మోదీ స్పష్టం చేశారని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాజకీయ లబ్ది కోసమే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పనిలో పడ్డాయని మండిపడ్డారు. ఎన్ఆర్సీ లేదని చెబుతున్నా అసదుద్దీన్ ఒవైసీ గుంటూరులో ప్రజలను ఎందుకు రెచ్చగొడుతున్నారని ప్రశ్నించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఓవైసీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ఇక ఈ కార్యక్రమాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఎందుకు పాల్గొంటున్నారని ధ్వజమెత్తారు. సీఏఏ వల్ల భారతదేశంలో ఏ ఒక్క ముస్లింలకు అన్యాయం జరగదని కన్నా పేర్కొన్నారు.

## బాబు కుట్రతోనే బీసీలకు అన్యాయం జరిగింది

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మంత్రులకు ఉందన్నారు. 30 రోజుల్లో ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బడ్జెట్ సమావేశాలు, విద్యార్థుల పరీక్షలు వంటి కీలక అంశాలు ప్రస్తుతం ప్రభుత్వం ముందు ఉన్నాయని, వాటన్నింటినీ సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల 50శాతానికి మించకుండా ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు సోమవారం ప్రభుత్వానికి సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి బొత్స సత్యనారాయణ తాడేపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు కుట్రతోనే వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్లు కోల్పోయారని మండిపడ్డారు. బలహీన వర్గాల ఎదుగుదలకు అడ్డుపడుతున్న చంద్రబాబు చరిత్ర హీనుడుగా మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి చెందిన ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని మంత్రి వెల్లడించారు. బీసీలకు చంద్రబాబు ఇచ్చే బహుమానం ఇదేనా అని నిలదీశారు. బలహీన వర్గాలు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవడం చూడలేక చంద్రబాబు వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.

బీసీలు అంటే చంద్రబాబుకు చులకన భావన. ఓట్లు వేసేందుకు వారిని ఉపయోగించుకుంటారు. వెనుకబడిన వర్గాలు అంటే చంద్రబాబుకు ఎందుకు అంత కడుపు మంట. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని గతంలో అన్నారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం రిజర్వేషన్లను బడుగు బలహీన మైనార్టీలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 59 శాతం రిజర్వేషన్లు ఉండాలని ప్రభుత్వం నిర్ణయిస్తే.. దానికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారు. చంద్రబాబు నాయుడే దగ్గరుండి టీడీపీ కార్యకర్తలతో కేసులు వేయిస్తున్నారు. ఆ పరిణామంతో టీడీపీలో ఉన్న బీసీ నేతలు సిగ్గుపడాలి అని అన్నారు.

## మిషన్ బిల్డ్ ఏపీపై సీఎం జగన్ సమీక్ష

పాదనలపై ఎన్‌బీసీసీ ప్రతిపాదనలు చేసింది. ఈ సమావేశం అనంతరం ఎన్‌బీసీసీ సీఎండీ పి.కె గుప్తాను సీఎం వైఎస్ జగన్ సత్కరించారు.

## ఉరి వాయిదాతో నిర్భయ తల్లి కంటతడి

ఆవరణంలోనే కూలబడిన ఆమె కొద్ది సేపు వెక్కి వెక్కి ఏడ్చారు. నలుగురు నిందితుల్లో ఒకడైన పవన్ క్షమాభిక్ష పిటిషన్ రాష్ట్రపతి ముందు పెండింగ్‌లో ఉన్నందున తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఉరిశిక్ష నిలిపివేయాలని ఢిల్లీకోర్టు ఇవాళ ఆదేశించింది.

ఈ నేపథ్యంలో నిర్భయ తల్లి స్పందిస్తూ... దోషులను ఉరితీయాలంటూ ఇచ్చిన సొంత ఆదేశాలను అమలు చేయడానికి కోర్టు ఇంత సమయం ఎందుకు తీసుకుంటున్నట్టు? ఉరిశిక్షను పదేపదే వాయిదా వేయడం మన వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తోంది. మన వ్యవస్థ మొత్తం నిందితులకే మద్దతు ఇస్తుంది. ఈ కేసులో కోర్టు ఏమి చేస్తుందో ప్రపంచం మొత్తం చూస్తోంది.... అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన జెసి-2

శ్రీకాకుళం: వికలాంగులైన తమకు ట్రై సైకిళ్లను మంజూరు చేయాలని కోరుతూ వి.జగ్గారావు, ఎ.యుగంధర్, చౌదరి రాము, కందివలస అప్పన్న కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించి స్పందించిన జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆ నలుగురికి ట్రై సైకిళ్లను మంజూరు చేయాలని, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.జీవన్ బాబును ఆదేశించారు. అందులో భాగంగా స్పందన కార్యక్రమం అనంతరం కవిటి మండలం కొజ్జిరియా గ్రామానికి చెందిన వి.జగ్గారావు, గార మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎ.యుగంధర్, భామిని మండలం బిల్లుమడ గ్రామానికి చెందిన చౌదరి రాము, లావేరుకు చెందిన కందివలస అప్పన్నలకు సంయుక్త కలెక్టర్ -2 రెడ్డి గున్నయ్య ట్రై సైకిళ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.జీవన్ బాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత కూన రవికుమార్ అరెస్ట్

శ్రీకాకుళం: ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ కూన రవికుమార్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగిని అసభ్య పదజాలంతో దూషించిన ఆయనపై కేసు నమోదు అయింది. కూన రవికుమార్‌పై 353, 306, రెడ్ విత్ 109 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కూనతో పాటు మాజీ ఎంపీటీసీ బొంగు వెంకటరత్నంపై కూడా ఆమదాలవలస పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

## ఇంటింటికీ పింఛన్లు పంపిణీ



కొయ్యూరుః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటికీ పింఛన్లు కార్యక్రమం వాలంటరీ నిర్వహించారు. ఇందులో భాగంగా రాజేంద్రపాలెం పంచాయతీలో సురేంద్ర పాలెం గ్రామంలో వాలంటరీలు ఇంటింటికి వెళ్లి పింఛను అందజేశారు. ఇంటికి వచ్చి పింఛన్లు అందించడంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 21 ఫిర్యాదులు



విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి మూడు, రెండవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి నాలుగు, ఐదవ జోన్‌కు సంబంధించి మూడు, ఆరవ జోన్‌కు సంబంధించి ఐదు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## స్పందనకు ప్రథమ ప్రాధాన్యతనివ్వండి

**జివియంసి స్పందనకు 225 పిర్యాదులు .. జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం,: జివియంసి కమిషనర్ డా.జి.సృజన స్పందన కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదుదారులనుండి ఫిర్యాదులను స్వీకరించారు. అవి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించియున్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 225 ఫిర్యాదులు అందాయి. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 93, ఒకటవ జోన్‌కు సంబంధించి 31, మూడవ జోన్‌కు సంబంధించి ఆరు, నాలుగవ జోన్‌కు సంబంధించి 12 , ఐదవ జోన్‌కు సంబంధించి 69, ఆరవ జోన్‌కు సంబంధించి 7, అనకాపల్లి జోన్‌కు సంబంధించి నాలుగు, భీమిలి జోన్‌కు సంబంధించి మూడు ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 41, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 8, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 39, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి మూడు, యుసిడి విభాగానికి సంబంధించి 50, జె.డి మరియు ఎఫ్ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎపి) కు సంబంధించి 5, ఇఇ(పిఎల్ అండ్ సి) విభాగానికి సంబంధించి మూడు, అదనపు కమిషనర్-3 కు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 36, ఇతరులకు సంబంధించి 39 పిర్యాదులు అందాయి.

## అంతరిక్ష చట్టాలపై గీతం జాతీయ మూట్‌కోర్టు

సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ఆధ్వర్యంలో మార్చి 5వ తేదీన అంతరిక్ష చట్టాలపై జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు తెలిపారు.

గీతం అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి పేరిట పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అంతరిక్ష రంగంలో సాధిస్తున్న ప్రగతి, ప్రైవేటు సంస్థలు సహితం అంతరిక్ష ప్రయోగాలకు ముందుకు రావడం నేపద్యంలో అంతర్జాతీయంగా రూపొందిన అంతరిక్ష చట్టాలపై న్యాయ విద్యను అభ్యసించే భారతీయ విద్యార్థులలో అంతరిక్ష చట్టాల పై అవగాహన పెంచడానికి ఈ పోటీలు దోహద పడతాయని పేర్కొన్నారు. మార్చి 8వ తేదీన జరిగే ఫైనల్స్‌కు ఆంధ్ర, తెలంగాణ న్యాయమూర్తులు హజరై విద్యార్థుల వాదనా పటిమను పరీక్షించి విజేతలను ప్రకటిస్తారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గోనడానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఒరిస్సా, బీహర్, ఝార్ఖండ్, ఛత్తిస్‌ఘర్, తమిళనాడు, మహరాష్ట్ర లకు చెందిన ప్రముఖ న్యాయ విద్యాలయాల నుంచి జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని వెల్లడించారు.

# బలవంత భూసేకరణ ఆపాలి

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విశాఖ జిల్లా కమిటీ**

విశాఖపట్నంః ఉగాదికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటన చేసి, తరతరాలుగా దళితులు, గిరిజనులు, సన్న చిన్నకారు రైతులు, పేదలు సాగుచేసుకుంటూ ఉపాధి పొందుతున్న భూములను ఎటువంటి హెచ్చరికలు, నోటీసులు ఇవ్వకుండానే బలవంతంగా పంటలు నాశనంచేసి తహశీల్దార్లు భూములు లాక్కుంటున్నారని, అదేమని అడిగితే బెదిరింపులకు పాల్పడి కేసులు పెడాతామని హెచ్చరికలు జారిచేస్తున్నా రని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఒకరైతు వరసుగా 3 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటే దానికి పట్టాలివ్వాలి. అలా ఇవ్వకపోతే భూ యాజమానిగా గుర్తించి నష్టపరిహారం చెల్లించి భూములు తీసుకోవాలని, సుప్రీంకోర్టులో స్పష్టంగా ఉన్నది.

దీనికి లోబడి జిల్లాలోని ఎక్కడ భూసేకరణ జరగలేదు. ఇటువంటి తప్పులకు అధికారులు, ప్రభుత్వం పూనుకొని రైతులను భయభ్రాంతులకు గురిచేసే బలవంతపు భూసేకరణ ఆపాలని, భూసేకరణ ఏ నిభంధనలు ప్రకారం తీసుకుంటున్నారో రైతులకు దళితులకు తెలియజేయాలని ఉన్నతాధికారులను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విశాఖ జిల్లా కమిటీ కోరుచున్నది.

## దళితుడిచెంపపై కొట్టిన టౌన్ ఎస్సై శ్రీనివాసరావు

**పోలీస్టేషన్ ముందు ముందు ధర్నా, ఏఎస్పీకి పిర్యాదు చేసిన దళిత సంఘాలు**



నర్సీపట్నంః 1వ తేదీన రాత్రి తన అక్కను పక్కింటి వారు కొట్టారని, అన్యాయం జరిగిందంటూ నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పొన్నపు శేఖర్ తన అక్కను తీసుకొని నర్సీపట్నం టౌన్ స్టేషన్‌కి వెళ్లాడు. ఎస్సై శకుంతలకు ఈ విషయాన్ని తెలియజేశాడు. ఎస్సై ఇరు వర్గాలపై కేసు నమోదు చేస్తామని చెప్పడంతో యువకుడు మాకు అన్యాయం జరిగిందని, అవతల వారిపై కేసు కట్టండని చెబుతున్న క్రమంలో ఎస్సైకే సలహాలు ఇస్తావా అంటూ స్టేషన్‌లో ఉన్న మరో ఎస్సై శ్రీనివాసరావు కలుగజేసుకుని యువకుడు చెంప చెళ్లుమనిపించాడు. బాగా చదువుకున్న యువకుడు ఈ హఠాత్‌పరిణామంతో మానసికంగా కృంగి పోయాడు. తనను ఎందుకు కొట్టారని నిలదీశాడు. అవసరమైతే నీవు దౌర్జన్యం చేశావని కేసు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. సార్ నా విషయమై విచారణ చేయండి నేను చాలా మంచి వాడినని వేడుకుంటున్నా నీ గురించి నేనేంట్రా తెలుసుకునేది, యూనిఫాం తీస్తే నేను కూడా పెద్ద రౌడీని అంటూ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసరావు ఊగిపోయారు. దీంతో ఆయన సదరు బాధితుడు అయిన శేఖర్ యొక్క సెల్ ఫోన్ లాక్కొని, స్టేషన్‌లోనే కూర్చోబెట్టారు. ఈలోగా విషయాన్ని తెలుసుకున్న దళిత హక్కుల పోరాట సమితి నర్సీపట్నం మండల అధ్యక్షులు యాదగిరి దాసు స్టేషన్‌కు వెళ్లి విషయాన్ని తెలుసుకొని సోమవారం పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరుగొల్లు రాజుబాబు, మానవ హక్కుల సంఘం నాయకుడు ఎం.సతీష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు మర్రా నాగరాజు, మరిడయ్య, షేక్ రోజా, జల్లూరు నాగరాజు, సుందరం మరికొంత మంది యువకులతో కలసి టౌన్ పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డికి పిర్యాదు చేసారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని దాసు తెలిపారు.

ఈ విషయమై వారు విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు వాక్ స్వాతంత్రాన్ని తమ అభిప్రాయాన్ని వెల్లడించే హక్కు స్వేచ్ఛ హక్కును ఎస్సై శ్రీనివాసరావు హరించడం పై కేసు నమోదు చేయకపోతే అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్షకు దిగుతామని ఏఎస్పీకి తెలిపామన్నారు. ఎస్సై శ్రీనివాసరావుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు కొట్టి శారీరకంగా మానసికంగా హింసించడం ఘటనపై కేసు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారని డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు యాదగిరి దాసు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠ, అన్నసమారాధన



విశాఖ సిటీః శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠను డైరీఫామ్ జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. విగ్రహం ప్రతిష్ట అనంతరం అన్నసమరాధనను వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామ లక్ష్మణ్, కనకరాజు, నారాయణరావు, వెంకట లక్ష్మి, శ్రీను, కన్నబాబు, సుబ్బయ్య, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అసోసియేట్ డీన్‌గా పడాల్ అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రవేశాల సంచాలకుల కార్యాలయం అసోసియేట్ డీన్‌గా వృక్షశాస్త్రం ఆచార్యులు ఎస్.బి పడాల్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులను పడాల్‌కు అందజేసి అభినందించారు.

## డయల్ యువర్ కలెక్టర్ కు 12 ఫోన్ కాల్స్

**డిసిఓ మిల్టన్**



విశాఖపట్నం : వ్యవసాయ భూములు గోపాలపట్నం గ్రామంలో ఉన్నాయని ఆన్ లైన్ లో చేయాలని పాయకరావుపేట మండలం గోపాలపట్నం గ్రామానికి చెందిన వి. వీరబాబు, పదవీ విరమణ అనంతరం వచ్చే బెనిఫిట్స్ ఇంత వరకు రాలేదని సబ్బవరం మండలానికి చెందిన కొప్పల ప్రసాద్, హౌస్ కమిటీ ద్వారా పట్టాలు ఇచ్చారు కాని ఇంత వరకు రెగ్యులర్ చేయలేదని, గాజువాక కు చెందిన డి మురళి కృష్ణ, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాను ఇంత వరకు మంజూరు కాలేదని సీతమ్మధార కు చెందిన పి. చంద్రశేఖర్, గ్రామంలో 61 సంవత్సరాల వయసు ఉన్న వారు ఫించను కోసం దరఖాస్తు చేసుకోగా సచివాలయంలో దరఖాస్తు తీసుకోవడం లేదని రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామానికి చెందిన బంటు రాజు, గాంధీ నగర్ లో ఉన్న మహాత్మా గాంధీ గురుకుల పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతోందని స్వంత భవనంనకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని అనకాపల్లి కి సంబంధించిన ముత్తంశెట్టి శిరీష, తదితరులు వివిధ సమస్యలను వివరించారు.

ఈ కార్యక్రమంలో స్పందన పర్యవేక్షకులు నాగరాజు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో మహిళా మృతి



మధురవాడ : మహా విశాఖ మధురవాడ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పీఎంపాలెం పోలీసులు తెలిపిన వివరాలు మేరకు నగరం నుంచి వస్తున్నా పోలాక్సు స్కూల్ బస్సు సీతమ్మధార హెచ్ బి కాలనీ నుండి మధురవాడ శివశక్తి నగర్ పుట్టిన రోజు వేడుకల కోసం హాజరయ్యేందుకు ద్విచక్ర పై కుటుంబంతో వస్తుండగా మధురవాడ జాతీయ రహదారి చంద్రంపాలెం దుర్గా థియేటర్ సమీపంలో స్కూల్ బస్సు వెనుక నుంచి ఢీకొట్టడంతో విజయలక్ష్మి (27) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు మృతదేహాన్ని కేజిఎచ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### స్పందనకు వచ్చే అర్జీలు పెండింగ్ లో

# లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులకు ఆదేశం - స్పందనకు 868 అర్జీలు**



విశాఖపట్నం : స్పందనకు వచ్చే అర్జీలు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహిం చిన స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరించారు. అర్జీల స్వీకరణలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ పిడి సీతామహాలక్ష్మీ లు అర్జీ దారుల నుండి 863 వివిధ రకాలకు చెందిన సమస్యలపై అర్జీలు స్వీకరించారు. జిల్లా అధికారులు, తదితర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ శ్రీనివాసరావు, స్పందన విభాగం పర్యవేక్షకులు ఎ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 14 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన .....

**- జీవీఎంసీ అధికారులు లేకుండా శంకుస్థాపనల ..... - ముక్కున వేలేసుకుంటున్న స్థానికులు ......**



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది గ్రీన్ గార్డెన్స్ వద్ద 14 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి , కల్వర్ అధికరణ నిర్మాణ పనులకు సంబందించి వైసీపీ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకట రెడ్డి శనివారం ఉదయం శంకుస్థాపన చేసారు. అయితే జీవీఎంసీ అధికారులు లేకుండా శంకుస్థాపన చేయడం కొసమెరుపు .. ఈపరిణామంతో స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు . వాస్తవానికి జివిఎంసి నిధులతో చేపడుతున్న అబివృద్ధి పనులకు సంబంధించి ప్రజా ప్రతినిధి లేక జివిఎంసి అధికారులు శంకుస్థాపన చేయాల్సి ఉంది కాని 40 ఇదేమి పాటించని పరిస్థితి కనిపిస్తుంది . కార్యక్రమంలో వైసీపి నాయకులు మైనారిటీ నాయకులు షేక్ బాబ్జి, బి.సి.సెల్ అద్యక్షులు రామరావు, ఎస్సి సెల్ అద్యక్షులు భాను ,రమణాజీ , తదితరులు పాల్గున్నారు .

## అంగన్వాడీలకు అదనపు బాధ్యతలు వద్దు




అచ్యుతాపురం : అంగన్వాడీలకు అదనపు బాధ్యతలు అప్పగించవద్దని అంగన్వాడి టీచర్లు కోరారు. సోమవారం సిఐటియు ఆద్వర్యంలో అంగన్వాడి టీచర్లు తమ సమస్యలపై తహశీల్దార్ నారాయణరావు కు వినతిపత్రం అందజేశారు.

అంగన్వాడి టీచర్లును కించపరిచే విధంగా మాట్లాడిన డీటీ పై చర్యలు తీసుకోవాలన్నారు.

బిఎల్ఓ పనులు అప్పగించవద్దని , గతంలో బిఎల్ఓ పనుల బకాయలను చెల్లించాలన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము , మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు .

# విజయభాను సంపాదకీయం

## సాహిత్యం వారసత్వ సంపద

ఆయాకాలాల ప్రజల అనుభవాల, భావాల, అభి రుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అంతకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైసలు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహుర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసుకోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభిమన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్లు పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

### ఖ్వాజా గరీబ్ నవాజ్ మజార్ షరీఫ్ వద్ద

# చాదర్ సమర్పించిన బర్కత్ అలీ



కంచరపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం వై ఎస్ ఆర్ సిపి.పార్లమెంట్ విభాగం మైనార్టీ అధ్యక్షులు బర్కత్ కి విజయవాడ క్యాంప్ కార్యాలంలో అందజేసిన అజ్మీర్ చాదర్

( పవిత్ర వస్త్రం ) అజ్మీర్ దర్గా ఖ్వాజా గరీబ్ నవాజ్ మజార్ షరిఫ్ వద్ద చాదర్ బర్కత్ అలీ అసమర్పించారు. ఈమేరకు అజ్మీర్ షరిఫ్ వద్ద సోమవారం నిర్వహించిన హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన చందనోత్సవంలో పాల్గున్న ఆయన హజ్రత్ మజార్ వద్ద చాదర్ సమర్పించారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి భవిష్యత్ కాలంలో ముఖ్యమంత్రి గా ఉండాలని ప్రార్ధించమని తెలిపారు . కార్యక్రమంలో సున్ని ముస్లిం నాయకులు.నసీర్ అహమ్మద్, ఇష్తి ఖార్ మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# చిన్నా సెంటర్‌కు చేరిన రథం



యానాం : శ్రీభూసమేత ఒకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా 8వతేదీన నిర్వ హించనున్న రధోత్సవానికి సంబంధించిన రథం చిన్నా సెంటర్‌కు చేరింది. కళ్యాణోత్సవాల్లో భాగంగా ప్రధాప నంగా స్వామివారిని రధోత్సవంపై యానాం పురవీధులో అత్యంత వైభవంగా ఊరేగిస్తున్న విషయం తెలి "సిందే. దీనిలో భాగంగా స్థానిక కొత్త బస్టాండ్ లో ఉన్న రధాన్ని స్థానిక ఆలయ సమీపంలోని చిన్నా సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆలయకమిటి అధ్యక్షుడు రాపగంటి ఉమాశంకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి దాన్ని తరలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, నలా మెకన్న, ఉత్సవ నిర్వాహ కులు అలయ కమిటి ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట కదం తొక్కిన జర్నలిస్టులు

- జర్నలిస్టులపై దాడులు నియంత్రించాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ ద్వారా విజ్ఞప్తి




విశాఖ సిటీః న్యూఢిల్లీతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో జర్నలిస్టులపై వరుసగా జరుగుతున్న దాడులను ఖండిస్తూ నేషనల్ అలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం అర్బన్, రూరల్ యూనిట్లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నాను నిర్వహించాయి. కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు కదం తొక్కారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించడంతో పాటు జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, జర్నలిస్టులపై దాడు లను నియంత్రించాలంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేషనల్ అలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఆయా ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించనట్లయితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్‌కు సమర్పించారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మహా విశాఖ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.నారాయణ్, ఎస్.అనూరాధ, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, విజయ్, ఇతర నేతలు మధు, సునీల్, శివప్రసాద్, కామాకుల మురళీకృష్ణ, ఎ.సాంబశివరావు, చిన్నికృష్ణ, వై.రామకృష్ణ, ఎన్.రామకృష్ణ, జి.శ్రీనివాస్, కామన్న, ఇజ్రాయెల్, కృష్ణమూర్తి నాయుడు, ఖలీల్, కె.వి.శర్మ, పి.రవిశంకర్, చింతా ప్రభాకరరావు, శ్యామలరావు, బొప్పన రమేష్, రామకృష్ణ, ఎం.వి.రాజశేఖర్, కృష్ణవేణి, రూరల్ జిల్లా నాయకులు కె.రామకృష్ణ, శివ, రమణ, చక్రవర్తి, కడలి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రెండు ఆటోలు ఢీ

# విద్యార్ధికి తీవ్ర గాయాలు



విద్యార్థి కాలు మధ్యలో ఇరుక్కుపోయి ఇనుప రాడ్డు

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో సోమవారం సాయంత్రం రెండు ఆటోలు ఢీకొన్న సంఘటనపై ఒక విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నర్సీపట్నం నుండి గొలుగొండ వస్తున్న ఆటో గొలుగొండ నుండి నర్సీపట్నం వెళుతున్న ఆటోలు చీడి గుమ్మల వద్ద బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో స్థానిక గురుకుల కళాశాలలో 7వ తరగతి చదువు తున్న హేమంత్‌కు ఆటో సైడ్ ఇనుపరాడ్డు హేమంత్ కాలు మధ్యలో దూరిపోయింది. దీంతో హేమంత్‌కు 108లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. హేమంత్ గురుకుల కళాశాల నుండి నర్సీపట్నం ఇంటికి వెళుతున్న ఈ సమయంలో ఆటో ప్రమాదం జరిగిందని తెలిసింది. దీనిపై గొలు గొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో నుజ్జు అయిన ఆటో

### విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో

## ప్రెస్‌నోట్ విడుదల



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్‌బాబు, సనపల వర ప్రసాద్, మేకా సత్యకిరణ్, కొయిలాడ వెంకటేష్ జాన్, పి.మురళీశేఖర్, బి.లలిత, బత్తుల సంజీవ్ నాయుడు తదితరులు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రెస్‌నోట్ విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా నిన్నటి దినపత్రికలలో విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిధిలో 39వ వార్డులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కొందరూ వైఎస్ఆర్ పార్టీలో చేరారని తప్పుడు ప్రకటనలు ఇచ్చిన వారిని హెచ్చరిస్తూ ఈ పత్రికా ప్రకటన విడుదల చేయడమైనది. మా తెదేపా నుండి వైకాపా పార్టీలో ఏ ఒక్క కార్యకర్త చేరలేదు. వైకాపా కార్యకర్తలనే ఫొటోలు దింపి తెదేపా నుండి చేరినట్లు మోసపూరిత ప్రకటనలు చేసిన వారికి తగిన గుణపాఠం త్వరలో చెబుతామన్నారు. దమ్ముంటే బహిరంగంగా పత్రికా విలేకరుల సమక్షంలో చేరిన వారి వివరాలు తెలపాలన్నారు. ఏరోజు, ఎప్పుడు పిలిచినా మేము బహిరంగ నిరూపణకు బద్ధంగా వున్నామన్నారు. కేవలం ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఈ రకమైన చిల్లర వేషాలు కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మరోసారి ఇటువంటి దుష్ప్రచారాలు, తప్పుడు ప్రకటనలు మానుకోవాలని లేకుంటే చర్యలు తీవ్రంగా వుంటాయని హెచ్చరిస్తూ ఈ పత్రికా ప్రకటన చేయడమైనదన్నారు.

## అక్వా రైతులకు మరింత అవగాహన అవసరం

### యాంటిబయాటిక్స్ వాడకం తగ్గించాలి - సదస్సులో వక్తలు

యానాం : యానాం నియోజకవర్గ పరిధిలో అక్వారైతులు యాంటిబయోటిక్స్ వాడకం తగ్గించడం తో పాటు మరింత అవగాహన అవసరమని వక్తలు అన్నారు. యానాం మత్వశాఖ అధ్వర్యంలో ఉప్పునీటి రొయ్యల పెంపకపు రైతులకు అవగహన సదస్సు నిర్వహించారు. స్థానిక సర్వశిక్షాభియాన్ సమావేశపు హాల లో మత్వశాఖ ఎడి దడల గొంతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీష ర్ గౌరిసరోజ, వక్తలుగా యానాం ఎస్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ మాధవిలత, శేఖర్ రావు, ఎమ్ పి ఇడిఎ నుండి ఎస్ఆర్సె రామాంజనేయులు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగాఅక్వారైతులకు రొయ్యల పెంపకంపై అవగాహనతో పాటు యాంటిబయాటిక్స్ వాడక నిషేధంపై వివరించారు. మనదేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతి చేసుకున్న రొయ్యలు వెనక్కు పంపడం జరుగుతుందన్నారు.

### యానాం సమస్యలపై ఓపెన్ హౌస్‌లో గవర్నర్‌తో

# మంత్రి మల్లాడి ముఖాముఖీ

### *3 పేజీల వినతి పత్రం సమర్పించిన మంత్రి మల్లాడి*

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి , యానాం వ్యాప్తంగా ఉన్నటువంటి పలు సమస్యలు పరిష్కారం కోరుతూ సామాన్య మానవుడిలాప్రజల తో పాటు పుదుచ్చేరి గవర్నర్ కిరణ్ బేడీ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమంలో యానాం సమస్యలు పరిష్కరించాలని 3 పేజీల వినతి పత్రం అందించారు

పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఈ మేరకు స్థానిక విలేకరులకు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ తో అభివ ృద్ధి సంక్షేమానికి సంబంధించిన పలు ఫైల్స్ జారీ చేయడంలో అటంకాలు ఎందుకు కలగజేస్తూనారు అని ముఖాముఖి అడగడం జరిగింది అన్నారు ప్రధానంగా జి కే అర్ సంస్థ నుండి మందులు కొనుగోలు చెయ్యాలి అని సిపార్ చేసింది మీరే, కేంద్రం తో వరద పరిరక్షణ గోడ పనులు చేయించాలని ఆ ఫైల్ పై వ్రాసి పంపించింది మీరే ,మళ్లీ మీరే కోర్రీ లు వేసి అటంకాలు పెట్టేది మీరే గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ సముద్ర ంలో నిర్వహించిన కార్యకలాపాలు సమయంలో ఉపాధి కోల్పోయిన యానాం మత్స్యకారులకు అందించవలసిన పరిహారం ,తక్షణమే అందించాలని, ఠాగూర్ కల్చరల్ సెంటర్ ,ఇంజనీరింగ్ కళాశాల, ఆయుష్ ఆసుపత్రి ,జిప్మ ర్ బ్రాంచ్‌ఆసుపత్రి నిర్మాణం 1400 వందల గృహలకు నోటీసులు ఇసుక రవాణా కు అనుమతులు ఉన్నా సరే ఇబ్బందులు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం సాయంత్రం 5 గంటలకు ఓపెన్ హౌస్ లో గవర్నర్ బంగ్లా లో మాట్లాడి వినతి పత్రం క్యూలైన్లలో నిలబడి సామాన్య ప్రజలతో పాటు అందించాను అన్నారు ఈవిధంగా నైనా సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నట్లు తెలిపారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు



సంకీర్తన

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే**
**నాస్తి కించన వేంకటేశ సమో దేవో న**
**భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలి యుగ వైకుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీని వాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యో త్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణదేవ రాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.



ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి పి.చిన్నారావు తెలిపారు. వీటిలో అమ్మఒడి మంజూరు చేయమని. రెండు ఇళ్ల స్థలాలు ఇప్పించమని, రెండు భూ ఆక్రమణ తొలగించమని ఒకటి, సిబ్బందికి గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి న్యాయం చేయమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఏవో చిన్నారావు తెలిపారు.

## 95 గంటల అఖండ సత్యసాయి భజన సంకీర్తన

భీమునిపట్నం : స్థానిక భగవాన్ సత్యసాయిబాబా మందిరంలో భగవాన్ సత్యసాయి 95వ జయంతి సందర్భంగా సాయి భక్తులు చేపట్టిన 95 గంటల అఖండ సత్య సాయి భజన సంకీర్తన ఆదివారం సాయంత్రం పరిసమాప్తం అయింది. సేవాసమితి కన్వీనర్ పి.బాలమాస్టార్ ఆధ్వర్యంలో వివిధ సత్యసాయి మందిరాలు నుండి విచ్చేసిన సాయి భక్తులు నిర్విరామంగా 95గంటల పాటూ సాయి సంకీర్తన నిర్వహించారు. ఈ సంద ర్భంగా నిర్వాహక ప్రతినిధులు సాయి కుమార్, సాయిరాం, బాలాజీ, బాబురావు, కరుణాకర్ తదితరులు ఈ కార్యక్రమం దిగ్విజయం చెయ్యడానికి ఎంతో కృషి చేశారనీ అన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ భజన కార్యక్రమం భీమిలి లో పెట్టడం వలన చాలా ఆనందంగా ఉందని చెప్పారు. భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాల నుంచి సాయి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేసిన భక్తులందరికి సత్య సాయి సమితి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హౌసింగ్ లేఔట్ ను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగయ్య



పరవాడ : పరవాడ మండలం గొర్లివానిపాలెం పంచాయితీ లో పేదలుకుఇచ్చే హౌసింగ్ లేఔట్ ను సోమవారము స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగయ్య ,తహశీల్దార్ గంగాధర్‌రావు, విఆర్వో అప్పారావు మరియు స్థానిక వైస్సార్సీపీ నాయకులు గొర్లి గోపి, గొర్లి రామారావు, గొర్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ద వండర్ కిడ్స్ ఎక్స్పో 2020..



విశాఖపట్నం : విద్యావిధానంలో ఆధునిక సంస్కరణలు అవసరమని వీఎంఆర్ డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. వుడా చిల్డ్రన్స్ ఏరినాలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వండర్ కిండ్స్ ఎక్స్ పో 2020కి ద్రోణంరాజు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ యాజమాన్యం అనుసరిస్తున్న ఎడ్యూ ఈజీ విద్యా విధానం అనుసరణీయమని ఆయన చెప్పారు. వండర్ కిడ్స్ పిల్లల్లో సృజన నిజంగా అబ్బురపచేవని ఆయన కొనియాడారు. ఒక్కో అంశంలో పిల్లల్లో ప్రతిభా పాటవాలు చూస్తే ఔరా అనిపించే విధంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. ప్రధానంగా విద్యలో పిల్లల్ని తిర్చిదిద్దే అంశాలు ఆకట్టుకున్నా యన్నారు. ఈ విషయంలో స్కూల్ ఆఫ్ వండర్ కిండ్ డైరెక్టర్ ఎమ్.రామనాయుడు, ప్రిన్సిపాల్ ఎమ్.వాణిశ్రీలకు ఆయన అభినందనలు తెలిపారు. స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ వ్యవస్థాపక డైరెక్టర్ మళ్ల రామునాయుడు మాట్లాడుతూ కిండర్ గార్డెన్ విద్యార్థులకు నోబుక్స్, నోహోమ్ వర్క్ తో ముందుకు తీసుకువెళ్లాలన్నది ఆయన సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీ నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలియాన్ ప్రెసిడెంట్ కుల్ భూషణ్ శర్మ, ఎపిపి యుఎస్ఎమ్ మెంటార్ ఎ.కృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ కె.టి.విష్ణుప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఏవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




గొలుగొండ : అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) 21వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు ఆశయాలతో యువత సాధనకై కేడిపేట అల్లూరి పార్క్‌లో సోమవారం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ 21 రాష్ట్ర మహాసభలు కాకినాడ వేదికగా ఈ నెల 5, 6, 7, తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర వ్యాప్తంగా యువజన సమాఖ్య ప్రతినిధులు, వివిధ రంగాలకు చెంది నటువంటి మేధావి వర్గం హాజరై వివిధ అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా నైపుణ్యం విద్య వైద్యం ఉపాధి అలాగే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టాన్ని చేయాలని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేసే దిశగా ఉద్యోగాల భర్తీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న, మా దేహాన్ని అయినా ముక్కలు కానిస్తాం కానీ దేశాన్ని ముక్కలు కానివ్వం ప్రతి భూని, విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు పైన అలానే దేశ ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ మతం పేరుతో ఎన్ఆర్‌సి, ఎన్ఆర్‌పి, సిఎఎకు వ్యతిరేకంగా పోరాటం కార్యాచరణ రూపొందించి దిశగా వేదిక కాబోతుందన్నారు.

కాబట్టి ఈ మహాసభలు యువతీ యువకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎం.భాస్కర్, పి.లోవరాజు, పి.కృష్ణ, పి.బాలరాజు, నానాజీ, డి.ప్రసాద్, శివ, ఆర్. ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 4న సామాజిక తనిఖీ ప్రజా గ్రామసభ

కొయ్యూరు : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 4వ తేదీన సామాజిక తనిఖీ పై గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మేరీ రోజ్ ఒక ప్రకటనలో తెలిపారు.2018 నుండి 2019 వరకు జరిగిన సామాజిక తనిఖీల్లో భాగంగా 33 పంచాయతీలలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని, అనంతరం ఆయా పంచాయతీలలో గ్రామసభ జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం పై జరిగిన పనులపై, ఈనెల నాలుగవ తేదీన బహిరంగ సభ మండల పరిషత్ ఆవరణలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు లు హాజరుకావాలని ఆమె కోరారు.

## జుత్తాడ శివాలయంలో ఘనంగా ధ్వజస్థంభం పున: ప్రతిష్ఠ



చోడవరం : మండలంలోని జుత్తాడ శివాలయంలో ద్వజస్తంభ పున: ప్రతిష్ట మహోత్సవం సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు వల్లభవఝుల నరసింహాఛార్యులు, కృష్ణమాఛార్యులు ఉదయం నుంచి గౌరీశ్వరస్వామికి, శివలింగంకు విశేష పూజలు జరిపి రుత్విక్‌లచే హోమ పూజ నిర్వహించారు. అనంతరం ధ్దజస్థంభం పున: ప్రతిష్ట, కలశ ప్రతిష్ట మహోత్సవంను నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. జుత్తాడ, గ్రామ పెద్దలు మళ్ల అప్పల సత్యనారాయణ, దొడ్డి సన్యాసినాయుడు, పీలా వెంకట గణేష్, రాపేటి త్రినాద్, దొడ్డి సత్యనారాయణ, మళ్ళ కోటేశ్వరరావు, పీలా ఈశ్వర రావు, ఇతర పెద్దలతో పాటు గజపతినగరం గ్రామ పెద్దలు కనిశెట్టి రాము నాయుడు, కనిశెట్టి దుర్గనాయుడు, మళ్ల శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అల్లర్ల బాధితులకు సహాయనిధి రూ.4,010లు



అనంతగిరి : సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో వర్తకుల నుండి విరివిగా విరాళాలు సేకరించారు ఈసందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లా డుతూ బీజేపీ ఆర్ఎస్ఎస్ స ృష్టించిన అలర్ల వలన సుమారు 50 మంది మృతి చెందగా 100 సంఖ్య లో నిరశ ృలయరని తెలిపారు అనంతగిరి మండల నుండి 4010 రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె మోస్య కొండలరావు దేవన్న నాగులు తదితరులు పాల్గొన్నారు.

# సన్‌స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమం



భీమునిపట్నం : బ్యాంక్ కాలనీలో ఉన్న సన్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ విశాఖ జిల్లా విద్యాశాఖా ధికారి బి.లింగేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించగా మండల విద్యాశాఖాధికారి అమృత బాలామణి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు చేసిన నమూనాలను చూసి విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులలోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా ప్రతిభ చూపాలని అన్నారు. సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ కు భీమునిపట్టణం మండలం నుంచి 3500 మంది విద్యార్థులు హాజరయి ప్రాజెక్టులు తిలకించారని తెలిపారు .ఈ కార్యక్రమంలో హోటల్ బ్లిస్ కేటరింగ్, వెగ్గీ రెస్టారెంట్ డైరెక్టర్ లక్ష్మీ లావణ్య లు ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి తమ సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సైన్స్ ఫెయిర్ ను విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి వాళ్ళ పిల్లల నమూనా లను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మూర్తి, ప్రధానో పాధ్యాయులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో నేడు అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం

చోడవరం : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నేడు (అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ శిరిశోళ్ల ఆదిగణపతినాయుడు తెలిపారు. ఉత్సవం సందర్భంగా స్వామి వారికి విశేష పూజలతో పాటు క్విజ్, షెటిల్ పోటీలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్ పోటీలు సోమవారం నిర్వహించడం జరిగిందన్నారు.

**నేడు జిల్లా స్థాయి ఎడ్లబండి, గుర్రం పరుగు పోటీలు:**

తీర్థమహోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం నుండి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు, మధ్యాహ్నం జిల్లా స్థాయి ఎడ్లబండి పరుగు పోటీలు, జిల్లా స్థాయి గుర్రం పరుగు పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందించనున్నామన్నారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టు క్యాంప్




విశాఖపట్నం : అక్కయ్యపాలెం నర్సింహా నగర్ రైతు బజారు రోడ్డులో ఫైజ్ ఫిటినెస్ స్టూడియో లో భరత్ షోటో గోజుర్యో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 98మంది కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్టు కార్యక్రమని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శివ సేన పార్టీ స్టేట్ చీఫ్ స్పోక్స్ పర్సన్. సురే.మహేష్ బాబు హాజరైయ్యారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశలో ఉన్నపుడే చదువుతో పాటు మంచితనం నేర్చుకోవాలి ఈ వయసులో కరాటేఅనే ఆత్మ రక్షణ వంటి యుద్ధ విద్యలో నైపుణ్యాని నేర్చుకోవాలి. వీటివలన ఆత్మస్థర్యని, శరీర ధృడత్వాన్ని పెంపొందిస్తుందాని ఆయన పేర్కొన్నారు.ఫైజ్ ఫిటినెస్ స్టూడియో అధినేత. ఫెయిజ్ భేగమ్ మాట్లాడుతూ ఈ రోజులో అమ్మాయిలకు ఆత్మరక్షణ ఏంత్యాన అవసరామని ఆమె తెలిపారు. అనంతరం ఫెయిజ్ భేగమ్ గాజువాకకు చెందిన ప్రసన్న అనే అమ్మాయి ఫెపమెన్స్ ను మెచ్చుకొని.నగదు.ఐదు వేల రూపాయలను బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ కరాటే పితామహులు, సంస్థ చైర్మన్ మళ్ల సూర్యారావు, చీఫ్ ఇన్ స్టెక్టర్ అమరపిని శ్రీనివాసరావు,అధ్యక్షులు మళ్ల సుధాకర్,సీనియర్ మాస్టర్లు పి వి రమణ,ఏ వెంకటరమణ, జి జానకీరాము,ఏ నాని,పి సాయిప్రతాప్, ఏ.సాయి, గణేష్ మహారణా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా




ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు కె.గోవిందరావు మాట్లాడుతూ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో అనేక సమస్యలతో పాటు వైద్యం కోసం వచ్చిన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. అత్యవసర సేవలు, గైనిక్, అర్థో, చిన్న పిల్లల వైద్యులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీకి అంబులెన్స్ సౌకర్యం పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న డాక్టర్లను, సిబ్బందిని భర్తీ చేయాలన్నారు. ఆసుపత్రి తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.

ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం వలన వైద్యం అందక గిరిజనులు మృత్యువాతపడు తున్నారన్నారు. కావున వెంటనే ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గిరిజన బాలుడు మృతి పై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, ఏరియా కోఆర్డినేటర్ నర్సీపట్నం ఆసుపత్రిపై సమగ్ర విచారణ చేయాలని కోరుతూ ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కెవి.సూర్య ప్రభ, సిపిఎం నాయకులు డి.సత్తిబాబు, ఎ.రాజు, బోనంగి చిన్నయ్య పడాల్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఈరెల్లి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ నాయకులు రమణ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# లీజుకి ఇచ్చిన స్థలం మాకు ఇప్పించండి



భీమునిపట్నం : భీమిలి మండలం చిట్టివలస గ్రామం 12.61 ఎకరాల స్థలం ను చిట్టివలస జ్యూట్ మిల్ యాజమాన్యం కు గిడుగు కుటుంబం లీజు ప్రాతి పదికి.న ఇచ్చిన స్థలం ను తమకు యధావిధిగా అప్పగించాలని ఆ కుంటుబ సభ్యులు గిడుగు కామేశ్వరరావు, గిడుగు సన్యాసిరావు, శ్రీనివాసరావు, ధనలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1914లో 5.75ఎకరాలు,1928లో 6.86 ఎకరాలు మొత్తం 12.61ఎకరాలు అప్పట్లో జ్యూట్ యాజమాన్యం నకు లీజుకి ఇచ్చినట్లు తెలిపారు. అయితే 2008వరకూ ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా జ్యూట్ యాజమాన్యం శిస్తు చెల్లించి,2009 నుంచి జ్యూట్ మిల్ లాకౌట్ అయిందని తెలిపారు. దాంతో జ్యూట్ యాజమాన్యం ను అడిగితే లాకౌట్ అయింది కదా అందు వలన శిస్తు ఇవ్వలేకపోతున్నామని బదులు చెప్పేవారని చెప్పారు. మిల్ లాకౌట్ అయ్యి 12ఏళ్ళు అయినను ఇంతవరకు ఎలాంటి శిస్తు ఇవ్వకపోగా ఇప్పుడు యాజ మాన్యం జ్యూట్ మిల్ అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. లీజుకి ఇచ్చిన పత్రాలు అన్నీ మా వద్ద ఉన్నాయని దీనిపై ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# స్పందన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో శివజ్యోతి

నర్సీపట్నం : ప్రతివారం స్పందనలో వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీ శివజ్యోతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా ప్రజల నుండి 22 అర్జీలు వచ్చాయి. కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లి గ్రామానికి చెందిన లాలం జయ లక్ష్మి తమ కుటుంబ సభ్యులందరికీ కలిపి 74.2 9 ఎకరాల సాగు భూమి ఉందని, కొంతమంది మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తగు న్యాయం చేసి తమ కుటుంబ సభ్యుల పేరున పట్టాదారు పాసుపుస్తకాలను ఇప్పించాలని కోరారు. నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన కుపరాల రామతల్లి సర్వే నంబర్ 445/4లో 0.90 సెంట్ల సాగు భూమి ఉందని భూమికి పట్టాదారు పాసు పుస్తకాలను ఇప్పించాలని కోరారు. మాకవరపాలెం, తామరంకు చెందిన చింతకాయల వరహాలమ్మ సర్వే నెంబర్ 36-5లో 0.72 సెంట్ల మెట్టు భూమి ఉందని, దానిలో సాగు చేసుకుంటున్నామని సర్వే చేసి పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు. కోటవురట్ల మండలం అన్నవరం గ్రామస్తులు తమ అర్జీలో వైయస్సార్ స్థలాలు పంపిణీలో భాగంగా సర్వే నెంబర్ 261-1లో 1.20 సెంట్ల భూమి ఉందని, తమ గ్రామస్తులకు ఆ స్థలంలో ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందిగా కోరారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల 20వ వార్డుకు చెందిన ఎస్.భువనేశ్వరి తమ వార్డులో విద్యుత్ స్తంభానికి ఎక్కువ సర్వీసు వైర్లు ఉన్నాయని కరెంటు సరఫరా సక్రమంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మున్సిపల్ కమిషనర్, గ్రామ సచివాలయంలో వినతులను ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నాతవరం మండలం గొలు గొండపేట గ్రామానికి చెందిన కందెల్లి వెంకయ్య సర్వేనెంబర్ 287/5లో 3 ఎకరాల మెట్టు భూమిలో తాను 60 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నానని దానిలో సుమారు 80 సెంట్లు పోరంబోకు భూమిని ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు తీసుకుంటున్నారని తగు న్యాయం చేసి తన భూమి తనకు ఇప్పించవలసిందిగా కోరారు. నాతవరం మండలం గునుపూడి గ్రామానికి చెందిన నిండుకొండ అచ్చయ్య సర్వేనెంబర్ 351-1లో 0.88 సెంట్ల భూమి ఉందని, దానిలో చాలా సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని, ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు తీసుకుంటున్నారని కోరారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా ప్రభుత్వ భూములను సేకరించి ఇళ్ల స్థలాలుగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో సిడిపిఒ జివి.రమణి, గృహ నిర్మాణశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధి. కారులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఆక్యుపంక్చరిస్ట్ భీశెట్టి అప్పలరాజుకు

# హైదరాబాద్‌లో ఘన సత్కారం

చోడవరం : చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామానికి చెందిన భీశెట్టి అప్పలరాజును తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, సుభాస్ ప్రత్యామ్నాయ వైద్య విధాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. అప్పలరాజు గత కొంత కాలంగా చోడవరం పట్టణం శివాలయం వీధిలో నివాస ముంటూ ఆక్యుపంచరిస్టుగా వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చిన రోగులకు సేవలు అందిస్తున్నారు.ముఖ్యంగా మూర్ఛ, కీళ్ల నొప్పులు, థైరాయిడ్, పక్షవాతం, మైగ్రేన్,తదితర సమస్యలతో దీర్ఘకాలికంగా బాధపడుతున్న వారికి ఆక్యు పంక్చర్, సుజోక్ థెరఫీల ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్టులు లేని, మందులు వాడని విధానంలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఆక్యుపంక్చరిస్ట్‌గా డిప్లొమా పొందడంతో పాటు, ఇటీవలే డిగ్రీను పొంది అప్పల రాజు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకుగాను సత్కరించారు.

తెలంగాణా జల వనరుల అభివృద్ధి ఛైర్మన్ వీరమల్ల ప్రకాష్‌రావు, దేవానంత జీయర్ స్వామి, ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ సుభాష్‌జీ చేతుల మీదుగా ప్రశంసా పత్రమును అందుకున్నట్లు అప్పల రాజు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజును అభినందించారు.

# 11వ వార్డులో 120,121 సచివాలయాలు సందర్శించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 11వవార్డు బిఎస్ లేఅవుట్‌లో సచి వాలయం నంబర్ 120, 121 విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయాలని సచివాలయ మరియు వాలంటరీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్-2 మస్తాన్, ఏఇ తులసి, ప్రభుత్వ అధికారులు, 11వవార్డు అధ్యక్షులు బి.వై.రావు, మధు లతనాయుడు, ఆదిరెడ్డి అప్పారావు, నికిత, కె.సుశీల, శ్రీను, కనక, వినయ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 26వవార్డులో భూమి పూజ



విశాఖసిటీ : దక్షిణ నియోజకవర్గం స్థానిక 26వవార్డ్‌లో పూర్ణా మార్కెట్ పందుపుల్లల సందు వద్ద 1కోటి 4లక్షల 2వేల రూపాయలు తో వార్డ్ లో పూర్ణమర్కెట్,పువ్వులసందు, అర్టిపల్లసండు,పిల్ మిల్ స్ట్రీట్, పండావీ ది,స్ప్రింగ్ రోడ్డు,ఫ్రూట్ మార్కెట్, ప్రాంతాలలో సీసీ.రోడ్స్,సీసీ. డ్రెయిన్లు, బీటీ రోడ్డు పనులు జివియంసి అధికారులు వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలతో భూమి పూజ చేయించారు. ఈ సందర్భంగా విఎంఆర్‌డిఎ.చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడతూ మన ప్రియతమ ముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రని అవి అన్నీ పేద ప్రజలందరికీ అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు జెడ్.సి జోన్3 వెంకటేశ్వరావు, ఇ. ఇ.గణేష కుమార్, డి ఇ.సంతోషి, ఎఇ.పార్వతి, వార్డ్ అధ్యక్షుడు కనకరెడ్డి, ఎం.గౌరీ శంకర్, కే.శ్రీనివాస్, బి.లక్ష్మీ,రమణమ్మ, రూపా, మార్కెట్ కమిటీ సభ్యులు వార్డ్ వైఎస్సార్ పార్టీ నాయ కులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 25న అందరికీ ఇల్లు పథకంపై డివిజన్ స్థాయి సమావేశం



పెద్దాపురం : మున్సిపల్ కార్యాలయంలో పేదలం దరికీ ఇల్లు సంబంధించిన డివిజన్ స్థాయి తాసిల్దార్ లతో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష జరుపుతున్న ఆర్‌డిఓ ఎస్.మల్లిబాబు

అందరికీ ఇళ్ల పథకంలో మార్చి 25 వ తేదీకి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయ వలసిఉందని ముఖ్య మంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆర్డీవో, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ నెల 25 వ తేదీ ఉగాది రోజున అందరికీ ఇల్లు పథకాన్ని తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. పెద్దాపురం పట్టణానికి సంబంధించిన 2250 మంది లబ్ధిదారులకు ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఉన్న రామేశ్వరం మెట్ట సంబంధించిన ఇళ్ల స్థలాల్ని, లే అవుట్ మ్యాప్ ను పరిశీలించారు. పట్టణ పరిధిలో జి ప్లస్ క్రింద ఒక సెంటు,రూరల్ లో ఒకటిన్నర సెంట్లు జి ప్లస్ కింద స్థలాన్ని భూ సేకరణను చేపట్టి లబ్ధిదారులకు పట్టాలు తయారుచేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇళ్ల పథకంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదని,దీనిపై యంత్రాంగం ప్రత్యేకమైన దృష్టి పెట్టిందని తెలిపారు. గతంలో 2250 మందికి 3 ఎకరాలు కావలసి ఉండగా ప్రస్తుతం జిప్లస్ గా మారడం వలన మరో 10 ఎకరాలు అదనంగా కేటాయించామని ఆర్డీవో తెలిపారు.లే అవుట్ మార్కింగ్‌లు పెట్టి స్థలాన్ని లెవెలింగ్ చేయించాలని అన్నారు. అనంతరం ప్రత్యేక కార్యదర్శి స్థలాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈయన వెంట పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్, తహశీల్దార్ బి.శ్రీదేవి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దేవిడ్ రాజు,మండల సర్వేయర్,విఆర్వో,తదితరులు ఉన్నారు. డివిజన్ లో అందరికీ ఇళ్లు పథకంలో ఇళ్ల స్థలం జి ప్లస్ గా కేటాయించాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు డివిజన్లలోని తహశీల్దార్లను ఆదేశించారు. ఆదివారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో అందరికీ ఇళ్లు పథకంపై డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ పట్టణాల్లో ఒక సెంటు, రూరల్ లో ఒకటిన్నర సెంట్లు జి ప్లస్ క్రింద ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలిపారు. డివిజన్ లో 25 వేల మందికి ఈనెల 25 ఇళ్ల పట్టాలు పంపిణీ చేయవలసి ఉందని తెలిపారు. లబ్ధిదారులకు జి ప్లస్ క్రింద కేటాయించడం వలన అదనంగా భూమి సేకరించవలసి ఉంటుందని, ప్రభుత్వ భూమి లేనిచోట స్వచ్ఛంద భూసేకరణ ద్వారా భూమిని కొనుగోలు చేయాలని అన్నారు. వీటికి సంబంధించిన సమాచారం కొరకు స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని తెలిపారు. ప్రస్తుతం 670 ఎకరాల భూమిని గుర్తించామని ఇంకా 176 ఎకరాలు డివిజన్ స్థాయిలో కావాలని తెలిపారు. సచివాలయ సిబ్బందిని, సర్వేయర్లను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సమావేశపరచి వారి ద్వారా భూసేకరణ ప్రక్రియ, లే అవుట్ పనులను వేగవంతం చేయాలని అన్నారు.

సిబ్బంది అందరూ అందరికీ ఇళ్లు పథకానికి సంబంధించిన విధులు నిర్వర్తించాలని,పనులలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.కేటాయించిన లబ్ధిదారుల నుండి వారికి ఇళ్లపట్టాలు ఇవ్వడానికి లబ్ధిదారుల నుండి ఆధార్ కార్డు,తెల్ల రేషన్ కార్డు, బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు తహశీల్దార్లు సేకరించుకోవాలని చెప్పారు.అనంతరం మండలాల వారీగా నివేదికను సమీక్షించారు.


ఈ సమావేశానికి ముందు మున్సిపల్ కార్యాలయం నుండి డివిజన్ లోని తహశీల్దార్ కార్యాలయం సిబ్బందితో అందరికి ఇళ్లు పథకంపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను ఆర్డీవో తెలియజేసారు.ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ జి.శేఖర్ ఆర్డీవో కార్యాలయం ఏవో చిన్నారావు, డివిజన్ సర్వే అధికారిణి జోషీలా,పెద్దాపురం తహశీల్దార్ బి.శ్రీదేవి,తహశీల్దార్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న నూకాలమ్మ అమ్మవారి కలశ ప్రతిష్ట



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయం పునః నిర్మాణం లో భాగంగా కలశ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 5 వతేదీ ఉదయం 9.42 ని.లకు జరిపించుటకు ఆలయ నిర్మాణ కమిటీ, పూజారులు, దేవాదాయ శాఖ అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో నిర్ణయించి నట్లు తెలిపారు. స్థానిక గంటస్థంబం స్టేజీ వద్ద దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఉపాధ్యక్షులు మారోజు సత్యప్రసాదరావు, శిల్ల కరుణాకర్ రెడ్డి లు మాట్లాడుతూ అమ్మవారి కలశ ప్రతిష్ట ఒక మంచిరోజు పునఃప్రారంభించాలనే ఉద్దేశంతో మార్చి5న జరిపించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు నీ ఆహ్వానించినట్లు తెలిపారు. కమిటీ ప్రధాన కార్యదర్శి గంటానూకరాజు మాట్లాడుతూ భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ తల్లి భీమిలి ప్రజలకు ఆశీస్సులు అందిస్తుందని, ఈ కార్యక్రమంలో అవంతి శ్రీనివాసరావుతో పాటు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చూస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం నిర్వహించడానికి కమిటీ తరపున ప్రతీ ఒకరు కష్టపడి డొనేషన్లు తెచ్చినట్లు చెప్పారు. సహాయ కార్యదర్శి మైలపిల్లి షణ్ముఖ రావు మాట్లాడుతూ ఈ నూకాలమ్మ కలశ ప్రతిష్ట భారీ ఎత్తున జరుగుతున్న నేపథ్యంలో భీమిలి ప్రాంతాల్లో ఉన్న వారి ద్వారా అన్నసమారాధన కార్యక్రమం పెట్టనున్న ట్లు చెప్పారు. ఈ సమావేశంలో కమిటీ కోశాధికారి ఉసిరికల బంగార్రాజు, 2020 ఉత్సవ కమిటీ సభ్యులు అప్పికొండ అప్పల నాయుడు, ఎచ్చెర్ల హరి, రామసూ రప్పడు, చిన ఎల్లాజీ దేవాలయ పూజారులు చౌదరి సత్యరాజ్, నూక వెంకటేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతరోత్సవాలు



రాజాం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం రాజాం పోలి పల్లి పైడితల్లి అమ్మవారి జాతరకు రంగం సిద్ధమైంది. 94వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం నుంచి జాతర ప్రారంభం కానుంది. శుక్రవారం నేత్రోత్సవం నిర్వహించారు. మూడు రోజులపాటు బొబ్బిలి రోడ్డులో మూడు కిలోమీటర్ల మేర భక్తులతో రద్దీ నెలకొంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు విజయవాడ, ఒడిశా తదితర ప్రాంతాల భక్తులు అధిక సం ఖ్యలో జాతరకు రానున్నారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్ర కథ ఇదీ... రాజాం పట్టణ పరిధి కొండంపేట గ్రామానికి చెందిన లంకలపల్లి వంశీకులు వెంకప్ప ఒకనాడు విజయనగరం జిల్లా పోలిపల్లి గ్రామంలో యాత్రకు కుటుంబంతో ఎడ్లబండిపై వెళ్లాడు. అమ్మవారిని భక్తితో కొలిచి జాతర నుంచి తిరిగి కొంతదూరం వచ్చేసరికి ఎవరో బండి ఎక్కినట్లు, ఆపై బరువై ఎడ్లు లాగడానికి కష్టమవడంతో వెనుదిరిగి చూశాడు. ఎవరూ కనిపించలేదు. చీకటిలోనే ప్రయాణించి కొండం పేట పరిసరాలకు వచ్చేసరికి ఎవరో బండిపై నుంచి కిందకు దూకినట్లు గజ్జల ధ్వని వినిపిం చింది. ఇంతలో నేను పైడితల్లిని పోలిపల్లి నుం చి నీ బండిపై వచ్చాను. ఈ పనస చెట్టుపై కొలువుంటానని పలికిందంట. దాంతో అమ్మ వారిని భక్తితో నమస్కరించి ఇంటికి చేరుకుని తెల్లవారి ఆ వార్తను బంధుమిత్రులకు చెప్పగా, అది మొదలు అమ్మవారు కొలువున్న పనస లింది. ఇంతలో దూకినట్లు గజల సం బండిపై

**జాతరకు ముస్తాబైన ఆలయం :** చెట్టు వద్ద వంశీకులు, గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల వారు పసుపు కుంకుమలు ఇచ్చి పూజించేవారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. గుడి నిర్మాణం... రాజాం గ్రామానికి చెందిన వ్యాపారి వాకచర్ల మల్లయ్య కోర్టు కేసుల్లో చిక్కుకుని తరచూ పార్వతీపురం కోర్టుకు వెళ్తుండేవారు. కేసులు ఎంతకీ తెగిపడక నష్టాలు పాలయ్యాడు. ఇలాంటి పరిస్థితిలో అమ్మవారు కలలో కనిపించి పనస చెట్టు వద్ద తనకు గుడి కట్టించాలని కోరిం ది. మరునాడు పార్వతీపురం వెళ్తూ కోర్టు వ్యవ హారంలో జయం కలిగితే తప్పకుండా ఆలయం కట్టిస్తానని మొక్కుకున్నాడు. కోర్టు కేసు గెలవడమేకాక దొంగలపాలైన అతని ధనం తిరిగి లభించింది. ఆ సంతోషంతో అమ్మవారిని దర్శించి ఆలయ నిర్మాణానికి పూనుకున్నాడు. తన స్నేహితులైన పీసపాటి సత్యనారాయణా చార్యులు, పొట్టా సత్యనారాయణ, సలాది వెం కటప్పడు, గుడివాడ పెంటయ్య సహాయంతో వాస్తు పండితుడైన మజ్జి రమణయ్య సూచన లతో 1926లో ఆలయ అంకురార్పణ చేసి, 1927 నాటికి పూర్తి చేశారు. అప్పటి నుంచి ఏటా ఫాల్గుణమాసం శుక్లపక్షం పౌర్ణమి ముం దు వచ్చే ఆది, సోమ, మంగళవారాల్లోఅమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరుగు తుంది. ప్రస్తుతం వాకచర్ల చిన్నరామారావు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తగా వ్యవహరిస్తు న్నారు. దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఈ ఆలయంలో జాతర నిర్వహిస్తున్నారు. ఈ సంద ర్భంగా ఇక్కడకు భారీగా .చిల్లర దుకాణాలతో పాటు జెయింట్ వీల్, సర్కస్ సెట్లు తదితర వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం నుంచి కిలో మీటరు మేర విద్యుత్ దీపాలంకరణ, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు మార్చి 1న ఎస్ వీ రమణా కళాపరిషత్ వారిచే సంప్రదాయ బృంద నృత్య పోటీలు ఉంటాయి. 2న పోలిపల్లి పైడితల్లి రాజాం పట్టణ ప్రాం తీయ కళాకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో గయోపాఖ్యానం (యుద్ధసీను), సత్యహరిశ్చం ద్ర (అరణ్యసీను) నాటకం ప్రదర్శించనున్నారు. 3న అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ఘటోత్సవంతో జాతర మహోత్సవం ముగుస్తుంది.

## ఇళ్ళులేని పేదలందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, అర్హుల లిస్టులలో చేర్చాలి :-సిపిఎం ధర్నా

విశాఖపట్నం : అర్హులైన పేదలందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ రోజు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆద్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా పెద్దమొత్తంలో పేదప్రజలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కా॥ సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ పెందుర్తి మండలంలో పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో వేసుకున్న పాకలను వందలాది పోలీసులు కాల్చివేసి ఇళ్ళలో ఉన్న వారిని అక్రమంగా అరెస్టులు చేసి నిర్భందించారు. బి.రమణీ, జి.అప్పలరాజులను సెంటర్‌జైల్లో పెట్టారని, మరో ప్రక్క ప్రభుత్వ స్థలాలను కొంతమంది పెద్దలు ఆక్రమించుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఎద్దేవ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఉగాదికల్లా పంపిణీ చేస్తామంటూ లేండ్‌పూల్లింగ్ పేరా పేదలదగ్గర నుండి భూములు లాకొంటున్నారు తప్ప ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయడం లేదని అన్నారు.

# 10వతరగతి విద్యార్థుకు పరీక్ష సామగ్రి పంపిణీ



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెల్ఫేర్ అసోసియేషన్, జిఎంఎం స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు గంట్యాడ శంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 23వతేదీ నుండి 10వతరగతి పరీక్షలకు హాజరు అవుతున్న పేద విద్యార్థులకు ప్లాంకీలు, లాంగు బుక్స్, స్కేల్స్, ఎలెజర్సు, పెన్స్, పెన్సిల్స్, పరీక్ష సామగ్రిని సన్‌మూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు సంరక్షణ చట్టాలపై అప్పటి నుండి విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని, ఆపద సమయంలో బాలికలు ఇప్పటినుండి విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని, ఆపద సమయంలో బాలికలు 112 నెంబర్ డయల్‌కు చేయాలని సన్‌మూర్తి బాలికలకు ఉద్దేశించి అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే పదికి వందశాతం సాధించుతారని బాలికలు బాలురలతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడాలని అసోసియేషన్ అధ్యక్షులు గంట్యాడ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ పైడిరాజు, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు చెంగల చిన్నారావు, జి.శాంతకుమారి, కంపర లక్ష్మి, మైచర్ల భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యదేవుని సన్నిధిలో సరస్వతీ దేవి పూజలు

## - జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈవో త్రినాధరావు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ప్రతీ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణతలు పొందు నిమిత్తము శ్రీ స్వామివారి దేవస్థానంలో చదువుల తల్లి అయిన సరస్వతీ మాతకు పూజలు జరిపించి విద్యార్థులకు పెన్నులు పంచిపెట్టడం జరుగుతుంది.ఆ ప్రకారము గానే ఈ సంవత్సరం కూడా ఫాల్గుణ శుద్ధ సప్తమి సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానంలో సరస్వతీ దేవి పూజలు ఘనంగా నిర్వహించారు.ముందుగా సరస్వతీ దేవీ అమ్మవారిని వివిధ రకాల సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించి ఆశీనులు గావించారు.అనంతరం దేవస్థానం ఈవో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆలయ అర్చకులు కోట.శ్రీను,అర్చకులు,వేద పండితులు సరస్వతీ దేవికి పెన్నులతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.వీరందరూ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని పండితులు పూజలు చేసారు.పూజలు అనంతరం విద్యార్థులకు పెన్నులు ఉచితంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్,లక్ష్మణ స్వామి,ఆలయ పర్యవేక్షణ అధికారి పోల్నాటి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్యులను అసిస్టెంట్ హెల్త్ ప్రొవైడర్స్‌గా గుర్తించాలి - పదిలం.బెన్నబాబు



అన్నవరం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకా తీసుకొంటున్న విలేజ్ క్లినిక్ ల ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్య ఆరోగ్య సంక్షేమం కొరకు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ గా బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన వారిని నియామకం చేసి గ్రామీణ,పట్టణ మురికివాడల్లో పేద ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశం హర్షదాయకం.కాని గతంలో పేదలకు ప్రాథమిక వైద్యం అంచాలనే ఆలోచనతో మహానేత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆర్ఎంపి,పిఎంపి తరహ వైద్యులకు ప్రాథమిక వైద్యం పై శిక్షణనిచ్చే విధంగా 429 జిఓ విడుదల చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా జిల్లా ఆసుపత్రులలో శిక్షణ ఇవ్వడం జరిగింది. నాటినుండి నేటి వరకు ఆ ట్రైనింగ్ పొందినవారికి గత ప్రభుత్వాలు ఏ విధమైన అర్హత పత్రములు కాని, ఉపాధి కాని కల్పించలేదు.కావున నేడు విలేజ్ క్లినిక్ లలో పారామెడిక్ శిక్షణ పొందిన ఆర్ఎంపి,పిఎంపి తరహ వైద్యులను సామాజిక ఆరోగ్య కార్యకర్తలగా తీసుకుని మా సేవలను ప్రభుత్వం వినియోగించుకొని గౌరవ వేతనం ఇచ్చి జీవన భృతి కల్పించాలని కోరుకుంటున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 50 వేల కుటుంబాలు రోడ్డున పడకుండా వారి అవేధనను అర్థం చేసుకోవలని గౌ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి గారిని వేడుకోంటున్నామని పత్రికా ముఖముగా తెలియజేసారు.


# పాత్రికేయులు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## -పాత్రికేయులపై దాడులు అప్రజాస్వామికం

## -జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఏపిడబ్ల్యుజెఎఫ్




కాకినాడ: జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లోని కలెక్టర్ మురళీధర్‌రెడ్డిని కలిసి ఫెడరేషన్ బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లుమల్లు ఏలియా, షేక్ సలీమ్‌లు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాతిక్రేయులను ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు అదే అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి జగన్ హామీ మేరకు ఉగాది నాటికి పాత్రికేయులకు కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తొలుత ఢిల్లీలో మీడియాపై జరిగిన దాడులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. పాత్రికేయులపై దాడులు అప్రజాస్వామికమంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. మీడియాపై దాడులు సిగ్గు చేటంటూ నినాదాలు చేశారు. ఢిల్లీలో మీడియాపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటియుసి, సిఐటియు, పలు కార్మిక సంఘాలు మద్దతు పలికాయి. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు షేక్ మున్నీ, ఫెడరేషన్ నాయకులు ఎండి అధికారి, వై.బంగార్రాజు, సిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, గోపి, సత్య, సురేంద్రబాబు, లక్ష్మీనారాయణ, బిక్కవోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ భాషా, వారణాసి శ్రీనివాసరావు, పి.వి.వి.సత్యనారాయణ, ఆంధ్రా డైరీ శ్రీనివాస్, టివి5 శ్రీనివాస్, కార్మిక నేతలు దువ్వా శేషుబాబ్జి, పలివెల వీరబాబు, జి.బేబీరాణి తదితరులు పాల్గొన్నారు.



# హిందీ సర్టిఫికెట్స్ పంపిణి



భీమునిపట్నం : స్థానిక ఆదర్స్ హిందీ ప్రేమీ మండలి ఆద్వర్యం లో నిర్వహించిన రాష్ట్ర బాష విశారద మరియు రాష్ట్ర బాష ప్రవీణలో ఉతీర్ణత సాధించిన 14మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు మాన్స్ స్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫసర్ జి ఎల్ ఎన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ బాష నేర్చు కోవడం వలన దేశ సమగ్రత మరియు సమైక్యత లకు తోడ్పడుటయే గాకుండా దేశములో ఎక్కడైన ఉపాధి అవకాశాలు పొంద వచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్ల సూర్య రామకృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీకి తాకాశి బాబూ రాజీనామ



అనకాపల్లి: డిసీఎంఎస్ మాజీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నాయకుడు తాకాశి బాబూ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆయనతోపాటు పదవ వార్డు కమిటీ సభ్యులు 17 మంది రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాకాశి వీధిలోనే ఆయన నివాసంలో జరిగిన వార్డు కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. క్రీయాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశంపార్టీలో పనిచేసానని వ్యక్తి గత కారణాల వలన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఈసందర్భంగా విలేకర్లకి తెలిపారు. త్వరలో వైసీపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఈసమావేశంలో దోసపాత్రుని సోమరాజు, తాకాశి సతీష్, బి. వెంకటరాజు, తాకాశి నరేష్, తవ్వా సంతోష్, గ్రంధి వినయ్, ఆదిలక్ష్మి, బోయిన వరాలు, జక్కుల లక్ష్మి, తాకాశి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే సిఎం జగన్ లక్ష్యం



అనకాపల్లి: రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మండలంలో సోమవారం గొలగాం, శంకరం కోడూరు, కొండుపాలెం, పాపయ్యపాలెం తదితర గ్రామాల్లో రైతుల్ని కలిసి భూములు ఇచ్చిన రైతులకు హక్కు పత్రాలు పంపిణీ చేసిన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అమర్‌నాథ్ మాట్లాడుతూ ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మందికి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని అన్నారు. అలాగే ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న డి పట్టా దారు రైతులకు ఎకరాకి 900 గజాల చొప్పున అలాగే ప్రభుత్వ భూమిలో ఆక్రమణలో ఉన్న వారికి 450 గజాల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ఈ స్థలాలకు హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని వీటిని లబ్ధిదారులు అమ్ముకోవడానికి వీలుగా ఉంటుందని అన్నారు. మిగిలిన రైతులు కూడా ప్రభుత్వాన్ని భూములు అప్పగించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సీతారామరావు, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోఆర్డీ ఆంజనేయులు, వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, గొర్లి సూరిబాబు, నారపిన్ని చంద్రశేఖర్, బొండా అప్పలరాజు, శ్రీరామ్, లక్ష్మణరావు, గ్రామ ప్రజలు తదిరులు పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరం

భీమునిపట్నం: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గ్లోరీ దయా కుమారి ప్రారంభించారు. కళాశాల విద్యార్థులు సుమారు 25 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ అప్పలనాయుడు, ఎన్. సి. సి. ఆఫీసర్ డాక్టర్ జి నాగ లక్ష్మమ్మ, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం మోతల ప్రభుత్వంగా ఉన్నాది గంటా నూకరాజు

భీమునిపట్నం: భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం మోతల ప్రభుత్వంగా తయారైందని విమర్శించారు . ప్రభుత్వం ఏర్పాటయి 9 నెలలు దాటినా ఒక్క అభివృద్ధి పనిచేయకపోయినా రద్దులు, మోతలు, మోసాలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం మిగిలిన రాష్ట్రాల కంటే ముందుగా ఉందని అడుగడుగునా సామాన్యులను మోసం చేస్తూ పరిపాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలల కాలంలో రెండు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని . పెట్రోల్ మీద లీటర్ కి 67పైసలు, డీజిల్ మీద రూ.1.7 పైసలు పెంచిందని, ఈ పెంపుదల కేంద్ర ప్రభుత్వం పెంచిన భారం కి ఇది అదనం అని గంటా నూకరాజు విమర్శించా రు. . ఏ ప్రభుత్వం అయినా పేద మధ్యతరగతి వారికి సంక్షేమం అందించేవిధంగా పరిపాలన చేయాలనిఅన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజులోనే డెత్ క్లెయిమ్ పరిష్కారం

శ్రీకాకుళం: ఖాతాదారుని సేవల్లో భాగంగా క్లెయిమ్ ఫర్ ష్యూర్ పేరిట డెత్ క్లెయిమ్ ను ఒక్కరోజులో పరిష్కరిస్తున్నట్టు ఐసిఐసిఐ ప్రూడెన్సియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ డిప్యూటీ మేనేజింగ్ డైక్టర్ పునీత్ నంద వెల్లడించారు. గురువారం విశాఖ పౌరగ్రంథాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిలేని లోటు తెలియకుండా వారి కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తామన్నారు. సాంకేతిక అభివద్ధి వల్ల సత్వర పద్దతిలో డెత్ క్లెయిమ్ లు అందిస్తున్నామని తెలిపారు.

# సామాన్యునికి అందుబాటులో ఉజ్వాల్ విహార్ కాకినాడ నుంచి ప్రారంభం



కాకినాడ : సొంత ఇల్లు కలగానే మిగిలి పోతున్న ఈ రోజుల్లో సామాన్యునికి ఆధునాతనతో కూడిన ఇళ్ళు అందించేందుకు ఉజ్వల్ విహార్ నూతన వెంచర్ ప్రారంభించినట్లు ఎన్ఎంవి బిల్డ్‌కాన్ సంస్థ అధినేత ఎన్.మధు వినయ్ తెలిపారు.స్థానిక జయ రెసిడెన్సిలో ఆదివారం వెంచర్‌కు సంబంధించిన బ్రోచర్ విడుదల చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విట్జర్లాండ్ సంస్థ సహకారంతో కాకినాడ ఉప్పలంక వద్ద వెంచర్ ప్రారంభిస్తున్నామని డబుల్ బెడ్ రూం ఇళ్ళు రూ.25లక్షలకు ,డూప్లెక్స్ రూ.45 లక్షలకు నిర్మిస్తామన్నారు.కొనుగోళ్ళపై రుణ సదుపాయ కల్పించబడుతుం దనిబుకింగ్‌లు ప్రారంభమయ్యాయన్నారు.త్వరలో రెండు తెలుగు రాష్ట్రాలలో వెంచర్లు ప్రారంభిస్తామని తెలిపారు.కార్యక్రమంలో వినయ్ తల్లితండ్రులు ఆనందరావు,అనంతలక్ష్మి, సూర్యప్రకాశరావు, వాస్తు పండిట్ కేశవచారి,సాంకేతిక నిపుణులు భరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ భూజల్ పథకంలో ఏపీ లేదు

**రాజ్యసభలో శ్రీ వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు జల్ శక్తి మంత్రి జవాబు**

న్యూఢిల్లీ: అటల్ భూజల్ యోజన పథకం కింద ఎంపిక చేసిన రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ లేదని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ రతన్ లాల్ కటారియా వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో భూగర్భ జలాల నిర్వహణ కోసం 6000 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రతిపాదించిన అటల్ ూజల్ యోదన పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. 6 వేల కోట్లలో సగం వాటాను ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సాయంగా అందిస్తుంది. మిగిలిన సగాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

# ఆదిత్య పీజీ క్యాంపస్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

కాకినాడ: ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రాంగణంలో బెంగుళూరుకి చెందిన యూరోపిన్స్ ఐ.టీ. సొల్యూషన్స్ సంస్థ యొక్క సీనియర్ మేనేజరు శ్రీ బి.వి.వి.యస్ శ్రావణకుమార్ గారిచే నిర్వహించబడిన ఐ.టీ. సెక్యూరిటీ అవగాహనా సదస్సులో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డా॥ బి. ఇ. వి. యల్. నాయుడు, ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి డి. బ్యూలా వైస్‌ప్రిన్సిపాల్ శ్రీమతి జీ. సత్య మరియు వీజూ విద్యార్థిని విద్యార్థులతో పాటు కంప్యూటర్ విభాగం అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సదస్సులో విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి శ్రీ బి.వి.వి.యస్ శ్రావణకుమార్‌గారు మాట్లాడుతూ పీ.జీ విద్యార్థులు ముఖ్యంగా వీజూ విద్యార్థులు తాము అభ్యసించిన కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ ఏలాంటి పాత్ర వహిస్తుందో వివరిస్తూ అసలు సెక్యూరిటీ అంటే ఏమిటి? అది ఎన్ని రకాలుగా ఉంటుంది, సాఫ్ట్‌వేర్ కంపెనీలో కంప్యూటర్ సెక్యూరిటీ యొక్క విశిష్టత, సాఫ్ట్‌వేర్ డేటాపై జరిగే సెక్యూరిటీ దాడులు గురించి ఎంతో వివరంగా చెప్పడం జరిగింది. ఐ.టీ. కంపెనీలలో ఇలా సెక్యూరిటీ దాడులు ఎదుర్కొన్నప్పుడు ఉత్పన్న మయ్యే అనుభవపూర్వక సమస్యలు గురించి వివరంగా చెప్పడం జరిగింది. అనంతరం అవసరమైన డాక్యుమెంట్స్ విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.

ఈ అవగాహన సదస్సులో దాదాపు 200 మంది వీజూ విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నడం జరిగిందని, ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రిన్సిపాల్ శ్రీమతి డి. బ్యూలా తెలియజేశారు.



### అప్పన్నహుండీ లెక్కింపు

# 87 లక్షల 73 వేల ఆదాయం



సింహాచలంః శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు సోమవారం దేవస్థానం అధికారులు చేపట్టారు. భక్తులు 21 రోజులకు 87 లక్షల 73 వేల 503 రూ.లు నగదు రూపంలో చేకూరగా, బంగారం 0.060. 200 గ్రాములు, వెండి 6.290.000 కేజీలు, విదేశీ కరెన్సీ చేకూరాయి. ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఈఓ ఎం. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరగగా సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపోటములు సహజం

- గెలుపు ఆనందాన్నిస్తుంది
- ఓటమి గెలుపునకు స్ఫూర్తినిస్తుంది
- ఆలిండియా మేజర్ పోర్ట్ స్పోర్ట్స్
- ప్రారంభించిన చైర్మన్ రామమోహన రావు




విశాఖపట్నంః ఆల్ ఇండియా మేజర్ పోర్ట్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ పర్యవేణలో 39వ అల్ ఇండియా మేజర్ పోర్ట్ క్రికెట్ చాంపియన్‌షిప్ 2019-2020ని విశాఖపట్నం పోర్టు ట్రస్టు నిర్వహిస్తోంది. విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్ కె. రామమోహనరావు పోర్టు డైమండ్ జూబ్లీ అవుడ్ డోర్ ( క్రికెట్) స్టేడియంలో సోమవారం ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ పిఎల్ హరనాధ్, సెక్రటరీ హరిచంద్రన్, శివకుమార్ పోర్టు చీఫ్ అంకౌంట్స్ అఫీసర్ ఇంచార్జ్, పోర్టు ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పది మేజర్ పోర్టులకు సంబంధించిన క్రికెట్ టీమ్‌లు పాల్గొన్నారు. చైర్మన్ రామమోహనరావు ఛాంపియన్‌షిప్ జెండాను ఎగురవేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వివిధ పోర్టుల నుంచి వచ్చిన క్రికెట్ జట్టు సభ్యులను పోర్టు చైర్మన్ పరిచయం చేసుకున్నారు. అనంతరం చైర్మన్, డెప్యూటీ చైర్మన్‌లు సరదాగా ఆడి మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామమోహనరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆందోళనలను దూరం చేస్తాయని, ఇటువంటి క్రీడల వల్ల ఒక ప్రాంతం గురించి ఇతర ప్రాంతాల వారు తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని, క్రీడాకారులకు, క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని చైర్మన్ అన్నారు. గెలుపు ఆనందాన్ని ఇస్తుందని ఓటమి గెలుపునకు స్ఫూర్తి ఇస్తుందని చైర్మన్ వెల్లడించారు. ఇక మ్యాచ్‌లన్నీ టి-20 ఫార్మాట్‌లో 6వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు జరుగుతాయి. విశాఖపట్నం పోర్టు డైమండ్ జూబ్లీ స్టేడియంతో పాటు రైల్వే స్టేడియంలలో ఈ మ్యాచ్‌లను ఉదయం, సాయంత్రం నిర్వహించనున్నారు. సేమీ ఫైనల్స్ రెండు మ్యాచ్‌లు, ఫైనల్ మ్యాచ్‌ను పోర్టు స్టేడియంలోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 6వ తేదీన ఆల్ ఇండియా మేజర్ పోర్ట్స్ క్రికెట్ చాంపియన్‌షిప్ ముగింపు వేడుకలను పోర్టు స్టేడియంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ చాంఫియన్‌షిప్‌లో 1. ముంబై పోర్టు ట్రస్టు, 2. కోల్‌కతా పోర్ట్ ట్రస్టు, 3. దీన్ దయాళ్ పోర్టు ట్రస్టు, 4. ట్యూటీకోరిన్ పోర్టు ట్రస్టు, 5. పారాదీప్ పోర్టు ట్రస్టు, 6. జవహర్ లాల్ నెహ్రూ పోర్టు ట్రస్టు, 7. చెన్నై పోర్టు ట్రస్టు, 8. న్యూ మంగుళూరు పోర్టు ట్రస్టు, 9. కొచ్చిన్ పోర్టు ట్రస్టు, 10. విశాఖపట్నం పోర్టు ట్రస్టు (హోస్టింగ్) లు పాల్గొంటున్నాయి.

మొదటి మ్యాచ్ విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ , చెన్నై పోర్టుల నడుమ పోర్టు స్టేడియంలో నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ విజయం సాధించింది. మధ్యాహ్నం పోర్టు స్టేడియంలోనే కోల్కతా ట్యుటికోరిన్ పోర్టుల మధ్య జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇక రైల్వే గ్రౌండ్స్‌లో ఉదయం పరదీప్, కొచ్చిన్ పోర్టుల మధ్య జరిగిన మ్యాచ్‌లో పరాదీప్ పోర్టు విజయం సాధించింది. ఇదే గ్రౌండ్‌లో మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో కండ్లా, ముంబై పోర్టులు తలపడ్డాయి. ఈ పోరులో ముంబై టీమ్ విజయం సాధించింది.

### 7వ తేదీలోగా జిల్లాలో లేఅవుట్‌ల

# ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్**



విశాఖపట్నంః ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి 20 రోజులే ఉన్నందున అన్ని పనులను వేగవంతం చేయాలని రెవిన్యూ, ఉపాధి హామీ, హౌసింగ్ శాఖల అధికారులను కోరారు. 7వ తేదీలోగా జిల్లాలలో లేఅవుట్‌ల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశామని తెలిపారు. మహిళల పేరుతో పట్టాలు ఇస్తున్నట్టు తెలిపారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా గ్రామ సచివాలయంలో కానీ, తహసీల్దారు, ఆర్‌డిఓలకు కొత్తగా దరఖాస్తులు ఇస్తే వాటిని సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారుల సమ్మతి మేరకు వారికి అనుకూలమైన, నివాసయోగ్యమైన స్థలాన్ని ఇళ్ల పట్టాల పంపిణీకి ఖరారు చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన సందర్భంలో, ఆక్రమణదారులతో చట్టపరమైన విధి విధానాల మేరకు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని తెలిపారు. తహసీల్దార్లు కోర్టు కేసుల విషయంలో సత్వరమే స్పందించి, లీగల్ అధికారులతో సమన్వయం చేసుకొని, ప్రభుత్వ వాదనను సమర్థవంతంగా కోర్టు దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీలు ఎల్. శివశంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, హౌసింగ్ శాఖ పీడీ జయ రామచారి, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఏయూకు విచ్చేసిన పర్డు వర్సిటీ ప్రతినిధుల బృందం

- సంయుక్తంగా కార్యక్రమాల నిర్వహణపై చర్చ
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్ర విశ్వకళాపరిషత్ః ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని పర్డు విశ్వవిద్యాలయం ప్రతినిధుల బృందం సోమవారం ఉదయం సందర్శించింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో పర్డు వర్సిటీ గ్లోబల్ పార్ట్నర్‌షిప్ విభాగం సంచాలకులు హెడి అరోల, సీనియర్ పేటెంట్ ఆపరేటర్ డాక్టర్ డి.హెచ్ ఆర్ శర్మలు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రూసా 2.0 పథకంలో భాగంగా వీరు ఏయూకు విచ్చేసారు. స్కిల్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ కార్యక్రమాలు చేపట్టే దిశగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో త్వరలో ఫార్మ పార్క్‌ను నెలకొల్పడం జరుగుతోందన్నారు. వివిధ ఫార్మరంగ పరిశ్రమలను భాగం చేస్తూ నిర్వహణ జరుపుతామన్నారు. విశ్వవిద్యాలయం కళాశాలలు, అనుబంధ కళాశాలలు, కోర్సుల వివరాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం రూసాలో ఏయూ భాగం కావడం గర్వకారణమన్నారు.

పర్డు వర్సిటీ ప్రతినిధి హెడి అరోల మాట్లాడుతూ తమ వర్సిటీ పరిధిలో 120 దేశాలకు చెందిన 9085 మంది విద్యార్థులు, 75 దేశాలకు చెందిన 1642 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులను కలిగి ఉన్న విశ్వవిద్యాలయాలలో తమది 8వ స్థానమన్నారు. తమ వర్సిటీ నుంచి గుర్తించిన 16 డ్రగ్స్ క్లీనికల్ ట్రయల్స్ స్థాయిలో ఉన్నాయని వివరించారు. భారతదేశానికి చెందిన 265 మంది అధ్యాపకులు, పరిశోధకులు తమ విశ్వవిద్యాలయంలో ఉన్నారన్నారు. సగటు వ్యక్తికి సైతం విద్యను చేరువ చేసే దిశగా తమ విశ్వవిద్యాలయం పనిచేస్తోందన్నారు. ఏయూ రూసా సమన్వయకర్త ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమణ మూర్తి మాట్లాడుతూ త్వరలో స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ అంశాలపై పనిచేస్తామన్నారు. ఏప్రియల్ మాసంలో ఏయూ నుంచి ప్రతినిధుల బృందం పర్డును సందర్శిస్తుందన్నారు. జూలై-ఆగష్టు మాసాల్లో పేటెంట్‌లపై సదస్సు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ఆర్ అండ్ డి డీన్ భుజంగ రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఎం.ప్రమీల దేవి, ఎస్.సుమిత్ర పాల్గొన్నారు.

# తవ్వవానిపాలెంలో జిల్లాస్థాయి కోలాటాల పోటీ

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు**

**జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాల నాయుడు**



సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో ఈనెల మూడవ తేదీన జరగబోవు గ్రామ ఆరాధ్యదైవమైన, భక్తులు అడిగిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వెదజల్లుతున్న పరదేశమ్మ జాతర మహోత్సవం సందర్భంగా వైసీపీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన జిల్లా స్థాయి వివిధ రకాల క్రీడా పోటీలకు అనూహ్య స్పందన లభించింది. ఈ క్రీడా పోటీలు బోకం శ్రీనివాసరావు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా జిల్లాస్థాయి కోలాటములు పోటీలను వైయస్సార్‌సీపి రాష్ట్ర కార్యదర్శి ,లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ అధినేత చొక్కాకుల వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని రెబ్బను కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జాతర సందర్భంగా వివిధ రకాల క్రీడా ఫోటోలును ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. సోదరుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాసరావు తన సొంత నిధులతో తవ్వవానిపాలెం గ్రామానికి అనేక రకాల సేవలు అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా



జిల్లాలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ ప్రాంతంలో గ్రామ దేవత పండగ భారీ ఎత్తున క్రీడలు ప్రోత్సహించినందుకు ఆయన అభినందించారు. 2వ తేదీన సోమవారం తొలి వేల్పు సందర్భంగా ఉదయం పది గంటలకి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో 20 టీములు పాల్గొన్నాయి. ఈ క్రీడలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 12 వేలు, ద్వితీయ బహుమతిగా 10 వేలు, తృతీయ బహుమతిగా 8 వేలు, నాలుగో బహుమతిగా 6 వేలు నగదు బహుమతులు, 3వ తేదీ రాత్రి జరిగిన ఎమ్మెల్యే ఈవెంట్స్ అను సంస్కృత కార్యక్రమం వేదిక పైన బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. సోమవారం రాత్రి 10 గంటలకు తొలివేల్పు సందర్భంగా శ్రీకృష్ణ రాయబారం అను పౌరాణిక నాటకం ప్రదర్శించారు. 3వ తేదీ మంగళవారం పరదేశమ్మ అనుపు మహోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించబడును. సాయంత్రం నాలుగు గంటల నుండి గుర్రం పరుగు పోటీలు నిర్వహించబడును. సాయంత్రం అమ్మవారి ఘటాలతో భారీ ఊరేగింపు జరిగిందని తెలిపారు. రాత్రి 9గంటల నుండి ఎమ్మెల్యే ఈవెంట్స్ ఎమ్ కే ఎల్ సౌండ్స్ వారి ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో ఈటీవీ, జబర్దస్త్ టీం సినీ కళాకారులచే సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు , చొక్కాకుల గోవిందా, బోకం బాలు ,బోకం కాసుబాబు అంతకాపల్లి మాజీ ఉప సర్పంచ్ గోర్లి అప్పారావు, శ్రీనివాసరావు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సత్కారం

- సత్కరించిన వి.ఎం.అర్.డి.ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు
- సంస్థలో ప్రతీ ఒక్కరి పాత్ర కూడా ప్రాముఖ్యమే
- మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు



సిరిపురం: సంస్థలో పనిచేసే క్రింది స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగి వరకు అందరూ కలసి అంకిత భావం తో పనిచేస్తేనే సంస్థ విజయవంతం అవుతుందని, ఇష్టం తో పనిచేస్తే ఎంత కష్టమైన పని అయినా సులభంగా సాధించవొచ్చునని విఎంఆర్డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు అన్నారు. విఎంఆర్డిఏలో 33 సంవత్సరాలు సర్వీస్ చేసిన వై. సత్యానందం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ , వైర్‌మాన్‌గా 33 సంవత్సరాలు సర్వీస్ చేసిన ఎస్. ఎల్లాజీ రావు మరియు ఛైన్మన్‌గా 35 సంవత్సరాలు సర్వీస్ చేసిన ఎన్ . పరమేశ్వర రావులను వాళ్ల కుటుంబ సభ్యుల మరియు అధికారుల సమక్షంలో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ విశాఖపట్నం అభివృధిలో తమదైన నిర్వహించిన ఉద్యోగుల్ని మెచ్చుకుంటూ నేటి తరం యువ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం రిటైర్మెంట్ బెనెఫిట్స్‌ను అందజేశారు. సెక్రెటరీ ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ సమయపాలనతో, క్రమశిక్షణతో పనిచేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.మనాజిర్ జిలానీ సామూన్, ఈ ఈ సోమశేఖర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ మరియు సహా ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### 'బకాయిలు వెంటనే విడుదల చేయాలి'

తాడేపల్లి: ఖరీఫ్ సీజన్‌లో 44 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సివిల్ సప్లై కమిషనర్ కోన శశిధర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆయన సోమవారం తాడేపల్లి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై కేంద్ర మంత్రులను కలిశామని పేర్కొన్నారు. 1820 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com